

ఆంధ్రజ్యోతి నిర్వహించిన కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా కార్యక్రమంలో డ్రా తీస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఐజీ త్రిపాఠి, డీజీఎం సూదా రామచంద్రరావు , ఎడిషన్ ఇన్‌చార్జి సూర్య దేవర సాంబశివరావు, బ్యూరో ఇన్‌చార్జి గింజుపల్లి భాస్కరరావు



మొదటి బహుమతి విజేతకు ఫోన్‌చేసి మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



డ్రా తీస్తున్న ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 128 మందిని వరించిన బహుమతులు
- డ్రా తీసి విజేతలకు ఫోన్ చేసి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని సర్'ప్రైజ్'
- తొలి విజేతకు బైకు, రెండో విజేతకు రిఫ్రిజిరేటర్, మూడో విజేతకు కలర్ టీవీ
- విశిష్ట అతిథులుగా హాజరైన ఐజీ త్రిపాఠి, హోమియో వైద్యుడు ఓవీ రమణ

ఆంధ్రజ్యోతి.. అదృష్టవంతులు

అట్టహాసంగా కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా

గుంటూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి పత్రిక 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులో నిర్వహించిన కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రాలో అదృష్టవంతులను బహుమతులు వరించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాతిపదికన గుంటూరులోని వెంగళాయపాలెం యూనిట్ కార్యాలయంలో శనివారం లక్కీ డ్రా పాఠకులు, ఏజెంట్ల సమక్షంలో అట్టహాసంగా జరిగింది. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, ప్రముఖ హోమియో వైద్యుడు ఓవీ రమణ విశిష్ట అతిథులుగా హాజరై విజేతలను ఎంపిక చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా చందాదారులు కార్యాలయనికి 25 వేల కూపన్లను పంపారు. వాటి నుంచి తొలి విజేతకు సంబంధించి కూపన్ కేంద్ర మంత్రి పెమ్మసాని తీయగా యడ్లపల్లి గౌరి అనే పాఠకు రాలిని అదృష్టం వరించింది. వెంటనే ఆమె మొబైల్‌కు పెమ్మ సాని ఫోన్ చేసి అమ్మా... మీరు ఆంధ్రజ్యోతి పాఠకులు కదా.. మీకు లక్కీ డ్రాలో బైక్ వచ్చింది అని చెప్పారు. దీంతో ఆమె అమితానందంతో పెమ్మసానికి కృతజ్ఞతలు తెలిపారు. మీరు తొలుత నాకే థాంక్స్ చెప్పాలంటూ సరదాగా పెమ్మసాని సంభాషించారు. ఆ తర్వాత ద్వితీయ బహుమతి కోసం కూపన్ తీయగా సయ్యద్ బీ బిహారీసాహెబ్ విజేతయ్యారు. ఆయనకు కూడా కేంద్ర మంత్రి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. మూడో బహుమతి కోసం కూపన్‌ని ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి తీయగా దోరడ్ల సుజాత విజేతగా ఎంపికయ్యారు. కార్యక్రమానికి హాజరైన పాఠకులు, ఏజంట్లు మరో 125 మందికి కన్సోలేషన్ బహుమతులు ఇచ్చేందుకు లక్కీ డ్రా తీశారు.

విజేతలు వీరే..

- **మోటార్ బైక్:** యడ్లపల్లి గౌరి, 6-19, కోస్టల్ బ్యాంకు దగ్గర, తక్కెళ్ళపాడు, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా.
- **185 లీటర్ల రిఫ్రిజరేటర్:** బిహారీసాహెబ్, 5-17/2, మెయిన్‌రోడ్డు, పిన్నెల్లి, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
- **32 అంగుళాల కలర్ టీవీ:** దోరడ్ల సుజాత, బృందావనం అపార్ట్‌మెంట్(303), నారాయణపురం, 2వ లైన్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.

త్వరలో బహుమతుల పంపిణీ

విజేతలు 128 మందికి త్వరలోనే బహుమతులను అందజేస్తామని ఆంధ్రజ్యోతి డీజీఎం సూదా రామచంద్రరావు తెలిపారు. త్వరలో ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాల పాఠకులకు జరగబోయే డ్రాలో బంపర్ బహుమతులుగా రెండు మారుతి స్విఫ్ట్ కార్లకు విజేతలు ఎంపిక జరుగుతుందన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆంధ్రజ్యోతి పాఠకులకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. పాఠకులు పత్రిక చందాదారులైనందుకు కృతజ్ఞతగా సుమారు రూ.కోటి విలువ చేసే బహుమతులను ఈ లక్కీడిప్ ద్వారా ఇస్తుండటం అభినందనీయమన్నారు. విజేతలకు, ఆంధ్రజ్యోతి పాఠకులకు పెమ్మసానితో పాటు ఐజీ త్రిపాఠి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి గుంటూరు ఎడిషన్ ఇన్‌చార్జి సూర్యదేవర సాంబశివరావు, బ్యూరో ఇన్‌చార్జి గింజుపల్లి భాస్కరరావు, ఆంధ్రజ్యోతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రేషన్ అక్రమాలకు.. ఇక చెక్

- ఈకేవైసీ తప్పనిసరి.. నెలాఖరు వరకు గడువు
- చేయించుకోకుంటే కార్డు దారులకు సరుకుల నిలిపివేత



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

రేషన్ పంపిణీలో అక్రమాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. అవకతవకలు నివారించేందుకు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో కార్డుదారులందరూ ఈకేవైసీ చేసుకోవాలని సూచించింది. ఈకేవైసీ చేయించుకోకుంటే కార్డుదారులకు రేషన్ నిలిచిపోయే అవకాశం ఉందని సంబంధిత అధికారులు అంటున్నారు. ఈకేవైసీకి నెలాఖరు వరకు ప్రభుత్వం గడువు ఇచ్చింది. రెండు నెలలుగా ఈకేవైసీ నమోదు జరుగుతున్నా చాలా మంది కార్డుదారులు ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోలేదు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 17,00,953 కార్డులు ఉన్నాయి. కార్డుదారులు చాలామంది జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. వీరు నెలల తరబడి గ్రామాలకు రావడంలేదు. ఇలాంటి వారి పేర్లు కార్డులో తొలగించకుండా ఉండాలంటే ఈకేవైసీ చేయించుకోవాలి. ఇటువంటి వారు స్థానికంగానే కాకుండా రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో ఉన్నా అక్కడి మీ సేవ, చౌకధరల దుకాణం, ఆధార్ కేంద్రాల్లో ఈకేవైసీ చేయించుకునే వెసులుబాటును కల్పించారు. అయితే ఈ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన లేదు. దీంతో ఈకేవైసీకి కార్డుదారులు పెద్దగా ముందుకు రాలేదు. ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఈకేవైసీ చేయించుకోకపోవడంతో నమోదు ప్రక్రియలో పెండింగ్ సంఖ్య ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు.

డీలర్లపై బాధ్యత..

రేషన్‌కార్డులోని సభ్యులందరూ ఈకేవైసీ చేయించుకునేలా డీలర్లు వారిళ్ల వద్దకు వెళ్లి వారికి అవగాహన కల్పించి నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. సచివాలయాల పరిధిలో క్లస్టర్ల వారీగా ఈకేవైసీ పెండింగ్ జాబితాను అధికారులు డీలర్లకు అందజేశారు. కార్డు దారులందరికీ ఈకేవైసీ చేయించాలని డీలర్లకు రెవెన్యూ శాఖ బాధ్యతలు అప్పగించింది. ఈ నెలాఖరులోగా ఈకేవైసీని నూరు శాతం పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. రేషన్ డీలర్లు, తహసీల్దార్లు, డీఎస్‌వోలు లాగిన్లలో ఈకేవైసీ వివరాలు అందుబాటులో ఉంచారు. గ్రామ, వార్డు సచివాలయాల మొబైల్ యాప్, రేషన్ షాపులోని ఈ-పోస్ పరికరాల ద్వారా ఈకేవైసీ అప్‌డేట్ చేసుకునే సౌకర్యం కల్పించారు. ఐదేళ్ల లోపు పిల్లలు మినహా కార్డులోని సభ్యులందరూ ఈకేవైసీ చేసుకోవాలని అధి కారులు సూచిస్తున్నారు. లేకపోతే కార్డుదారులకు భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. కార్డుల్లోని సభ్యులు ఈకేవైసీ చేయించుకోకుంటే సంబంధిత సభ్యుడి పేరు కార్డులో ఉండదని అధికారులు చెబుతు న్నారు. ఈకేవైసీ చేయించుకుని వారికి భవిష్యత్‌లో రేషన్ అందే పరిస్థితి ఉండదంటున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం కొత్త కార్డుల మంజూరుతోపాటు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు అవకాశం ఇవ్వనున్నది. ప్రభుత్వ పథకాలకు సంబంధించి కార్డు ఆధారంగా లబ్ధి చేకూరేందుకు ఈకేవైసీ ఉపయోగపడ నున్నది. ఈ పరిస్థితుల్లో కార్డు దారులు డీలర్ల వద్దకు వెళ్లి ఈకేవైసీ నమోదును పరిశీలించుకోవాల్సి ఉంది. ఈకేవైసీ కాకుంటే తప్పనిసరి గా ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలి.

దాతల సహకారంతో అభివృద్ధి

- హనుమంతరావు వర్ధంతి సభలో మంత్రి రవికుమార్

అద్దంకి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిధులకు తోడు దాతల సహకారం, పలు సేవా సంస్థలు అందించే సీఎస్ఆర్ నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దివంగత మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతిని పురస్కరించుకుని ఎస్ఆర్ఆర్, అసిస్ట్, సింథైట్ సంస్థల సహకారంతో 37 మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటీలను శనివారం అద్దంకి మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దంకి అభివృద్ధికి దాతలు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. దాతల సహకారంతో వచ్చే విద్యాసంవత్సరంలో 10 వేలమంది విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేస్తామన్నారు. అనంతరం 17 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 13 స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు రూ.17.50 లక్షల రుణాల చెక్కును అందజేశారు. ముందుగా పట్టణంలోని నామ్ రోడ్డులో సత్యనారాయణ కళా మందిర్ ఎదురు ఏర్పాటు చేసిన జనరిక్ మందుల షాపును మంత్రి ప్రారంభించారు.

ప్రజల నుంచి వినతి పత్రాల స్వీకరణ

మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రజల నుంచి వినతిపత్రాలను మంత్రి రవికుమార్ స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిపత్రాన్ని తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీవో శింగయ్య, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, సింథైట్, అసిస్ట్ సంస్థల ప్రతినిధులు సలాం, కృష్ణహరీష్, విష్ణుప్రియ, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మత్స్యశాఖ కమిషనర్ రమా శంకర్‌నాయక్

సూర్యలంకలో సీవీడ్ కల్చర్

నిజాంపట్నం, ఓడరేవులలో ఫిషింగ్ హార్బర్లు ● మత్స్యశాఖ కమిషనర్ రమా శంకర్‌నాయక్

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సూర్యలంక సముద్ర తీరంలో సీవీడ్ కల్చర్‌కు శ్రీకారం చుడుతున్నట్లు మత్స్యశాఖ కమిషనర్ రమాశంకర్‌నాయక్ తెలిపారు. బాపట్ల కలెక్టరేట్‌లోని మత్స్యకార కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిజాంపట్నం, ఓడరేవులలో రెండు ఫిషింగ్ హార్బర్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సముద్రతీరంలోని వనరులను ఆక్వా కల్చర్ అభివృద్ధికి వినియోగించుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. జిల్లాలో రూ.28 కోట్లతో ఆక్వా పార్క్ త్వరలో అందుబాటులోకి రాబోతుందని తెలిపారు. మత్స్యకారుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ బి.కృష్ణకిషోర్, జాతీయ మత్స్యకార సంఘం నాయకులు అనంత నగేష్‌బాబు, మత్స్యశాఖ అభివృద్ధిఅధికారులు కిశోర్‌రెడ్డి, రవీంద్ర, సాయి సందీప్, రాయల్ మెరైన్ ఎండీ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.24 (ఆదివారం సాయంత్రం)

సహరి : 4.53 (సోమవారం ఉదయం)

ఆదాయాభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలి

అధికారులకు కలెక్టర్ జె.వెంకటమురళి దిశానిర్దేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయం, మత్స్యసంపద ఉత్పత్తుల విస్తీర్ణంతో ఆదాయం వృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ఆదాయాభివృద్ధి లక్ష్యాలపై కలెక్టరేట్‌లో శనివారం జరిగిన సమావేశంలో కలెక్టర్ వివిధశాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వృద్ధి రేటు 10.7 శాతం లక్ష్యంతో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందులు లేని సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. 30,998 హెక్టార్లకు సేంద్రియ సాగు లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. తద్వారా జిల్లాకు రూ.4,943 కోట్ల ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మత్స్యసంపద, ఆక్వాసాగు ద్వారా ఏడాదిలో 12,440 కోట్లు ఆదాయం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఏడాదిలో 13.41 వృద్ధి రేటు సాధన దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఆరు బీచ్‌లను అభివృద్ధి చేయడం ద్వారా ఏడాదికి రూ.535 కోట్ల ఆదాయం లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామన్నారు. పర్యాటకంపై 18.88 వృద్ధి రేటు ఉంటుందన్నారు. అటవీసంపద వృద్ధి చేయాలని ముందుకు సాగాలని సూచించారు. ఉద్యాన పంటలు అదనంగా 1650 హెక్టార్లకు విస్తరింప చేస్తే రూ.4,065 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. 11.49 శాతం వృద్ధి రేటు సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. 3 వేల హెక్టార్లలో సూక్ష్మబిందు సేద్యం సాగేలా రైతులను చైతన్యపర్చాలన్నారు. కృత్రిమ పద్ధతిలో 49,675 గేదెలను ఉత్పత్తి చేయాలన్నారు. దీంతో పాలదిగుబడి పెరిగి ఆదాయం రూ.6,630 కోట్లకు చేరే లక్ష్యంతో 15.20 శాతం వృద్ధి రేటు సాధనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రానైట్, ఇసుక, కంకర వనరులతో రూ.110 కోట్ల ఆదాయం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమల విస్తరణతో ఆదాయం రూ.1941 కోట్లకు పెంచాలన్నారు. రైల్వే లైన్ ద్వారా రూ.109 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. తాజాగా రైల్వేగూడ్స్‌రాక్ వంటి వనరులతో ఏడాదిలో వృద్ధి రేటు 5.83 పెరగనున్నదన్నారు. సమావేశంలో జేసీ ప్రఖర్‌జైన్ పాల్గొన్నారు.

భయాన్ని వీడి లక్ష్యాలను సాధించాలి

- కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని
- ముగిసిన 'చలపతి మహోత్సవ్'



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, హీరాలాల్ సమారియా

తాడికొండ(మోతడక) మార్చి 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు భయాన్ని వీడి లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని గ్రామీణాభివృద్ధి, కమ్యూని కేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. చలపతి విద్యా సంస్థలు స్థాపించి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాలుగు రోజుల నుంచి జరుగుతున్న చలపతి మహోత్సవ్ ముగింపు వేడుకలు శనివారం మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాలల వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయం నీ కలలను మింగేస్తుంది.. బద్ధకం నీ లక్ష్యాలను చంపేస్తుంది... అనుమానం నీ నమ్మకాన్ని నాశనం చేస్తుంది... నమ్మిన విషయాన్ని భయపడకుండా అమలు చేసిన వ్యక్తి వ్యవస్థగా మారగలడని పేర్కొన్నారు. ఆరోజుల్లో మాకు గాని, నాకంటే పెద్దవారికి గాని ఇప్పుడు ఉన్నంత విషయ పరిజ్ఞానం లేదన్నారు. సమాజం గురించి చెప్పే వాళ్ల లేరన్నారు. కానీ ఇప్పటి విద్యార్థులకు ఎక్కడ లేనటువంటి టూల్స్ యాక్సెస్ అందు బాటులో ఉన్నాయని తెలిపారు. వైవీ ఆంజనేయులు బిల్డింగ్స్ నిర్మించలేదని.. తనకున్న విజ్ఞానంతో బిల్డర్లను తయారు చేశారన్నారు. విద్యార్థులు తలుచుకుంటే ఒక మహాత్మా గాంధీ, ఒక నరేంద్ర మోడీ అలాగే నారా చంద్రబాబునాయుడు కూడా కావచ్చునని తెలిపారు. గ్రోత్ మైండ్ సెట్ అంటే మనతో పాటు మన చుట్టూ ఉన్నవాళ్లు కూడా విజయవంతులు అయినప్పుడే అని అన్నారు. ఏ విషయంపైనైనా సరే ఇతరులపై ఆధారపడవద్దు అని చెప్పారు. విద్యార్థులు పాజిటివ్ ఎనర్జీని పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, కేంద్ర ప్రభుత్వ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ హీరాలాల్ సమారియా, విశ్రాంత డీజీపీ ఎం. మాలకొండయ్య, చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు, బీజేపీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ పాతూరి నాగభూషణం, చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరి వై సుజిత్‌కుమార్, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువ వైద్యుడు మృతి

పెళ్లి జరిగిన 9 రోజులకే ఘటన



భార్య లావణ్యలో డాక్టర్ శివాచారి (ఫైల్)

పెదకాకాని, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కాళ్ల పారాణి ఆరక ముందే ఒక యువ వైద్యుడు మృతి చెందాడు..... కోటి ఆశలతో కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన ఆ యువ వైద్యుడు మృత్యువాత పడ్డాడు.... వివరాల్లో కెళ్తే ఒంగోలు నగరానికి చెందిన శివాచారి(32) అనే యువకుడు డాక్టర్‌గా పీజీ చదువుకుని పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలోని ఆస్పత్రికి వైద్యులుగా వచ్చారు. గుంటూరులో నివాసం ఉంటూ గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తూ ఎందరో పేదలకు వైద్య సేవలు అందించి రోగుల మనసులు దోచుకున్నాడు. కుటుంబ పెద్దలు లావణ్య అనే వైద్యురాలితో ఈనెల 13న ఒంగోలులో ఘనంగా వివాహం జరిపించారు. కొత్త భాగస్వామితో జీవితాన్ని ప్రారంభించిన డాక్టర్ శివాచారి రెండు రోజుల క్రితం అర్ధరాత్రి అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతనిని వైద్య చికిత్స కోసం విజయవాడలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. హార్ట్ స్ట్రోక్ రావడంతో గుండెకు ఆపరేషన్ చేశారు.. అయినా ఆయన కోలుకోలేకపోయారు. ఆపరేషన్ జరిగిన కొన్ని గంటలకే మృతి చెందాడు. పెళ్లి జరిగిన కొద్ది రోజుల్లోనే శివాచారి మృతి చెందటం రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది.

ముగిసిన విజ్ఞాన్ నిరులోత్సవ్

- క్రీడా, సాంస్కృతిక,కళారంగాల్లో సత్తాచాటిన యువత

గుంటూరు(విద్య),మార్చి 22 (ఆంధ్రజ్యోతి): యువత ఏదైనా పనిని ప్రారంభించే ముందు మీకు నచ్చితేనే చేయాలని, సినీ నటుడు, వ్యాఖ్యాత, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు అన్నారు. పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ లావు రత్తయ్య చిత్రంలో ప్రదీప్ మాచిరాజు తదితరులు

కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న విజ్ఞాన్ నిరూలోత్సవ్ ముగింపు వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ యువత జీవితంలో ఏం సాధించాలన్నా ధైర్యం, ఆత్మస్థైర్యం ఉండాలి. అవి ఉంటేనే విజయం మీ సొంతమవుతుందన్నారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన కాడెన్స్ ఇన్వెకాస్ డైరెక్టర్ నల్లపనేని మాధురి మాట్లాడుతూ సాంకేతికత నిరంతరం మారిపోతుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఫైటింగ్ స్పిరిట్, ఫ్లెక్సిబుల్ మైండ్‌సెట్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ఉండాలన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడు లెర్నింగ్ ప్రక్రియను ఆపకూడదన్నారు. విద్యార్థులు ఏదైనా పనికి ఎక్కువ సమయాన్ని కేటాయించే బదులు.. అదే పనిని ఇష్టంగా, అభిరుచితో చేయాలన్నారు. విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య ప్రసంగిస్తూ వినూత్న ఆలోచనలకు కాసింత క్రియేటివిటీ, టెక్నాలజీను జోడించి ఉపయోగించుకుంటే జీవితంలో విద్యార్థులు ముందుకు దూసుకెళ్లి పోవచ్చని అన్నారు. ఇలాంటి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా ఎలా పనిచేయాలనే విషయాలు తెలుస్తాయన్నారు. జాతీయ స్థాయి విజ్ఞాన్ నిరులోత్సవ్‌లో భాగంగా మొత్తం 45 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను, సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో సినిమా హీరోయిన్ దీపిక పిల్లి, ఎస్‌బీఐ మేనేజర్ కే ప్రియాంక, నిరుల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

ఏపీ వైద్య, ఆరోగ్య ప్రత్యేక చీఫ్ సెక్రటరి ఎంటీ కృష్ణబాబు

సిబార్ ఆధ్వర్యంలో ముగిసిన జాతీయ దంత వైద్య సదస్సు

పెదకాకాని, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): తక్కెళ్ళపాడులోని సిబార్ దంత వైద్య కళాశాల, డిపార్ట్మెంట్ ఆఫ్ ఓరల్ మెడిసిన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని వెన్యు కన్వెన్షన్ సెంటర్ నందు జాతీయ ట్రిపుల్ ఓ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. రెండు రోజుల నుంచి జరుగుతున్న సదస్సు శనివారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వైద, ఆరోగ్య స్పెషల్ చీఫ్ సెక్రటరి మొవ్వ తిరుమల కృష్ణబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ సిబార్ దంత వైద్య కళాశాల జాతీయ సదస్సును ఆంధ్రప్రదేశ్లో నిర్వహిస్తున్నందుకు అభినందనీయమన్నారు. ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓరల్ మెడిసిన్, ఓరల్ పెథాలజీ, సర్జరీకి డిపార్ట్మెంట్లు సంయుక్తంగా నోటి క్యాన్సర్ నివారణలో కృషి చేయాలని పిలుపునిచ్చారు.



విజయవాడలో జరిగిన జాతీయ దంత వైద్య సదస్సులో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య ప్రత్యేక చీఫ్ సెక్రటరి ఎంటీ కృష్ణబాబు, డాక్టర్ కృష్ణప్రసాద్ తదితరులు

సదస్సులో దేశ నలుమూలల నుంచి 500 మంది ఓరల్ మెడిసిన్, ఓరల్ పెథాలజీ, ఓరల్ సర్జరీ నిపుణులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. వరల్డ్ క్యాన్సర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఓరల్ మెడిసిన్, రేడియాలజీ, ఓరల్ సర్జరీ రంగాలకు చెందిన ప్రముఖ వైద్యులు, శాస్త్రవేత్తలు వక్తలుగా పాల్గొని, వారి అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ఓరల్ పెథాలజీ సెక్రటరి డాక్టర్ కే రంగనాథన్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రవి కిరణ్, ఇండియన్ అకాడమీ ఆఫ్ ఓరల్ మెడిసిన్, రేడియాలజీ అధ్యక్షులు డాక్టర్ శ్రీకృష్ణ, కార్యదర్శి డాక్టర్ శివప్రసాద్, ట్రెజరర్ డాక్టర్ అవినాష్ తేజస్వి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ సమత, ట్రెజరర్ డాక్టర్ సేతు మంజూషా, సైంటిఫిక్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు నాయక్, సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎల్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను వివరిస్తున్న వైనం



ద్విచక్ర వాహనంపై ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయుడు వెంకయ్య

తెనాలి అర్బన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల కోసం ఓ ఉపాధ్యాయుడు వినూత్న ప్రచారం చేపట్టారు. పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు వివరిస్తూ ద్విచక్ర వాహనంపై మైకు పెట్టి వీధి వీధి తిరుగుతున్నారు. రూరల్ మండలం సంగం జాగర్లమూడిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు బట్టు వెంకయ్య చుండూరు మండలం వేటపాలెం స్కూల్‌లో సోషల్ టీచర్‌గా పని చేస్తున్నారు. తన ద్విచక్ర వాహనంపై మైకు ఏర్పాటు చేసి ప్రభుత్వం కల్పిస్తున్న 26 సదుపాయాలను రికార్డు చేసి ప్రతిరోజూ పాఠశాల పూర్తయ్యాక గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రచారం చేస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సౌకర్యాలు, తాజాగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను, తల్లికి వందనంలో ప్రతి విద్యార్థికి సాయం, వంటి పలు అంశాలను ప్రచారంలో వివరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఆదరణ పెంచేందుకు కృషి చేస్తున్న ఆయనను పలువురు అభినందిస్తున్నారు.

కృష్ణానదిలో పడి యువకుడు మృతి

అచ్చంపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఓర్వకల్లు గ్రామానికి చెందిన కోట రా కుమార్(23) కృష్ణానదిలో పడి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. రాకుమార్ తన స్నేహితులు మరో ఐదుగురితో కలసి సరదాగా నదిలో ఈతకు వెళ్లారు. రా కుమార్ కృష్ణా నదిలో లోతు ఉన్న వైపు వెళ్ళి ప్రమాద వశాత్తు మునిగి పోయాడు. బంధువులు అచ్చంపేటలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు నిర్ధారించారు.

ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొని వృద్ధుడు మృతి

మాచవరం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డు వెంబడి ఉన్న చెట్టుకు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఉన్నాయి. గంగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన బుడ్డ శివ రామయ్య(65) ద్విచక్ర వాహనంపై పిడుగురాళ్ళ వెళ్ళి తిరిగి వస్తున్న సమయంలో కళ్ళు తిరిగి ద్విచక్ర వాహనం రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొనటంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి బంధువులకు సమాచారం అందించారు.

రాకేష్ గాంధీకి 14 రోజుల రిమాండ్

కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరు పరిచిన పోలీసులు

చిలకలూరిపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియా పోస్టింగ్ కేసులో అరెస్టు అయిన చిలకలూరిపేట వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జి దొడ్డా రాకేష్ గాంధీని చిలకలూరిపేట అర్బన్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని శనివారం ప్రశ్నించారు. అతడి వద్ద నుంచి కేసుకు సంబంధించిన పలు వివరాలను సేకరించారు. న్యాయస్థానం అనుమతితో పోలీసులు రాకేష్ గాంధీని శ్రీకాకుళం సబ్ జైలు నుంచి శుక్రవారం రాత్రి ఇక్కడకు తీసుకువచ్చారు. న్యాయస్థానం అనుమతినిచ్చిన గడువు ముగియడంతో రాకేష్ గాంధీని చిలకలూరిపేట న్యాయస్థానంలో శనివారం రాత్రి హాజరు పరిచారు. అనంతరం అతడికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీనితో అతడిని నరసరావుపేట సబ్ జైలుకు పోలీసులు తరలించారు. రాకేష్ గాంధీపై వేరువేరు చోట్ల మొత్తం 16 కేసులు ఉన్నట్లు సమాచారం.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శనివారం నాటికి 519.80 అడుగులు ఉంది. ఇది 148.91 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 7033 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7190 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 16,023 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ ఇన్‌ఫ్లో వాటర్‌గా 3405 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	109, 117, 128
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



అపరేషన్ చేయించుకున్నవారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్న వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే నరేంద్రవర్మ

వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి హాస్పటల్ సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకొని కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారికి శనివారం ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫౌండేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ 93 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఫౌండేషన్ తరుపున వైద్యశిబిరం నిర్వహించి విడతలవారీగా ఆపరేషన్‌లు చేయించటం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలు విస్తరించి మరింత మందికి కంటివైద్యసేవలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఎమ్మెల్యే ఇఫ్తార్

కర్లపాలెం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండలంలోని ముస్లింలకు పంచాయతీ పరిధిలోని దండుబాటులో ఉన్న ఈద్గా వద్ద వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ముస్లింలకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి వడ్డించారు. ఈ కార్యక్రమంలో బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖరబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, టీడీపీ నాయకుడు బొంతు శివస్వామిరెడ్డి, కర్లపాలెం మండల టీడీపీ నాయకులు బాజి, పఠాన్, నక్కల వెంకటస్వామి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, పిట్ల వసంతరెడ్డి, ఏపూరి భూపతిరావు, మునిపల్లి చిన్న, మాడా శ్రీనివాసరావు, మాబు బాషా, మెకానిక్‌బాబు, గాఫూర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు

● న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కె.శ్యాంబాబు

కర్లపాలెం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : లైంగిక వేధింపులు, అశ్లీలత వంటి నేరాల నుంచి పిల్లలను రక్షించటానికి, నేరవిచారణ కోసం ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసినట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, ఆరవ అదనపు జిల్లా జడ్జి కె.శ్యాంబాబు తెలిపారు. కర్లపాలెం మండలం పేరలి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జడ్జి శ్యాంబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ న్యాయసేవాధికార కమిటీతో న్యాయ సహాయం పొందుట గురించి వివరించారు. సదస్సులో న్యాయవాదులు టి.విజయ్‌కుమార్, దగ్గుమల్లి కిరణ్‌కుమార్, పారా లీగల్ వలంటీర్లు కె.శ్రీనివాసరావు, ఎస్.శామ్యూల్ జాన్సన్, ఎస్సీవో గొర్రెముచ్చు వందనం, పంచాయతీ పెద్దలు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కె.శ్యాంబాబు

నెలాఖరులోపు ఈకేవైసీ చేయించుకోవాలి : జేసీ

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : రేషన్‌కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ తెలిపారు. పౌరసరఫరాల శాఖ ఉత్తర్వుల మేరకు రేషన్‌కార్డు కలిగి ఉండి ఈకేవైసీ చేయించుకోనివారు జిల్లాలో సుమారు 1,12,723 మంది ఉన్నారన్నారు. వీరందరూ ఈనెల 31వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. లేనిచో ఏప్రిల్ నుంచి రేషన్‌కార్డులో ఉన్న లబ్ధిదారులలో ఈకేవైసీ చేయించుకోని వారికి రేషన్ ఇవ్వబడదన్నారు. రేషన్‌కార్డులు ఉన్న ఏరియాకు సంబంధించిన రేషన్‌డీలర్‌ల వద్ద, గ్రామ రెవెన్యూ అధికారి వద్ద, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్‌ల వద్ద ఈకేవైసీ నమోదు కాని వారి జాబితా ఉంటుందన్నారు. కావున సంబంధిత దుకాణం వద్ద కెళ్ళి ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు.

భూగర్భ జలాలను సంరక్షించుకోవాలి : డాక్టర్ డీడీ స్మిత్

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : నీటి వనరులను పొదుపుగా వాడుకుంటూ భూగర్భ జలాలను సంరక్షించుకోవాలని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డీడీ స్మిత్ తెలిపారు. ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల దగ్గర నుంచి చీలురోడ్డు మీదగా పాతబస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో అసోసియేట్ డీన్ మాట్లాడుతూ నీటి కాలుష్యాన్ని నివారించాల్సిన బాధ్యత విద్యార్థులతోపాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి.రవిబాబు, డాక్టర్ హెచ్‌వీ హేమ్‌కుమార్, ఓఎస్ఏ డాక్టర్ ఎస్.అశోక్ కుమార్, డాక్టర్ కేవీఎస్ రామిరెడ్డి, డాక్టర్ బి.శ్రీనివాసరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

హిమనీ నదాలను కాపాడుకోవాలి : డ్వామా పీడీ



సభలో మాట్లాడుతున్న డ్వామా పీడీ ఏవీ విజయలక్ష్మి

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : భూతాపం వల్ల హిమనీ నదాలు సత్వరం కలిగిపోవటంతో నీటి కొరత ఏర్పడుతున్నదని, భవిష్యత్తు తరాల మనుగడ కోసం అందరం కలిసి కట్టుగా హిమనీ నదాలను కాపాడుకోవాలని డ్వామా పీడీ ఏవీ విజయలక్ష్మి తెలిపారు. ప్రపంచ నీటి దినోత్సవం డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో శనివారం అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.సర్దార్ బేగ్ అధ్యక్షతన జరిగింది. డ్వామా పీడీ మాట్లాడుతూ ప్రజలందరూ తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు, న్యాయవాది తోట రామాంజనేయులు, కరణం రవీంద్ర, మానం అప్పారావు, సహదేవుడు, శంకరరావు, డాక్టర్ సోమేశ్వరరావు, అరుణకుమారి, దిలీప్, సునీత పాల్గొన్నారు.

27న ఎంపీపీ పదవి ఎన్నిక

పిట్టలవానిపాలెం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన షెడ్యూల్ మేరకు ఈనెల 27వ తేదీన ఉదయం 11 గంటలకు పిట్టలవానిపాలెం మండల ప్రజాపరిషత్ అధ్యక్ష పదవికి ఎన్నిక స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ఆధ్వర్యంలో జరుగుతుందని ఎంపీడీవో ఐ.సత్యనారాయణ తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలతో ఈ ఎన్నికలను నిర్వహించటం జరుగుతుందని, ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఎంపీపీగా దెందుకూరి సీతారామరాజు వ్యవహరిస్తున్నారని తెలిపారు.

డీఎస్పీని సన్మానించిన పట్టణ పోలీసులు

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మహోన్నత సేవా పతకానికి ఎంపికైన బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనేయులను పట్టణ సీఐ ఆర్.రాంబాబు, ఎస్ఐ విజయ్‌కుమార్‌లు సిబ్బందితో కలిసి శనివారం సన్మానించారు. ఉత్తమ సేవలందించినందుకుగాను ఈ పతకం లభించటం సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో మరెన్నో పతకాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్‌కు ఉత్తమ సేవా పతకం

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహించే 12 మందికి ఉగాది పురస్కారాలను ప్రకటిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్‌కు ఉత్తమ సేవాపతకం, డీఎస్పీ గోగినేని రామాంజనేయులకు మహోన్నత సేవాపతకం, సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్‌నాయక్‌కు, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్‌లకు సేవా పతకాలు లభించాయి. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు పోలీసు సిబ్బంది సేవ, ఒకరికి ఉత్తమ సేవ పతకాలు వచ్చాయి.

పార్కుల అభివృద్ధికి చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



బాపట్ల రైల్వేస్టేషన్ కూడలిలోని చంద్రకళాపార్క్‌లో గ్రీనరీ

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : 'కళ తప్పిన.. చరిత్ర కలిగిన చంద్రకళాపార్క్' అంటూ 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. పట్టణంలో ఉన్న ప్రతి పార్క్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. పార్క్‌లలో గ్రీనరీ ఏర్పాటుతోపాటు పిల్లలు ఆడుకోవటానికి ఆటవస్తువులు, పెద్దలకు ఉపయోగపడే వ్యాయామ పరికరాలు ఆధునీకరిస్తున్నారు. లేని చోట్ల కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి పార్క్‌లో వాకింగ్ ట్రాక్‌లు నిర్మిస్తున్నారు. ముఖ్యంగా రైల్వేస్టేషన్ కూడలిలోని చరిత్ర కలిగిన చంద్రకళాపార్క్ విస్తీర్ణం తగ్గిపోయినప్పటికి ఉన్న దానిని సద్వినియోగం చేసి పచ్చటి మొక్కలు నాటి గ్రీనరి పెంచారు. పిల్లలకు సంబంధించిన ఆటవస్తువులు దెబ్బతినిపోవటంతో వాటికి మరమ్మతులు చేశారు. అదేవిధంగా వివేకానందకాలనీలోని పార్క్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నారు. అన్నిరకాల వసతులు కల్పించేవిధంగా చర్యలు చేపట్టారు. బాపట్లలో మొత్తం 10 పార్క్‌లను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఒక్కొక్క పార్క్‌లో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి తెలిపారు. వేసవికాలం పూర్తిఅయ్యే నాటికి అన్ని పార్క్‌లను అభివృద్ధి చేస్తామని చెప్పారు. అదేవిధంగా పెయింటర్స్ కాలనీలోని పార్క్, భీమావారిపాలెంలోని ముక్కోణపు పార్క్, విశ్వబ్రాహ్మణకాలనీలోని పార్క్, బ్యాంక్ కాలనీలోని పార్క్‌లను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇవికాకుండా జమ్ములపాలెం ఆర్‌వోబి కింద, జీబీసీ రోడ్డులోని ఆర్‌వోబి కింద ఉన్న పార్క్‌లను కూడా ప్రాధాన్యత ప్రకారం త్వరలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. రైలుపేటలోని పొట్టిశ్రీరాములు పార్క్‌ను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. బాపట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో పాతభవనం తొలిగించిన చోట పనికిరాని వస్తువులు పడేసి అధ్వానంగా ఉండేది. ఇక్కడ కూడా నూతనంగా పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. వాకింగ్ ట్రాక్‌తోపాటు పచ్చటి మొక్కలు, విద్యుత్ దీపాలతో సుందరీకరణ చేపట్టే విధంగా పనులు ప్రారంభించారు.



బాపట్ల వివేకానందకాలనీలోని పార్క్ అభివృద్ధి చేస్తున్న చిత్రం



బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్క్ ప్రాంతం

బెట్టింగ్ పెనుభూతం లాంటిది.. ఆశపడి బలికావద్దు

● ఎస్పీ తుషార్ డూడి



బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : బెట్టింగ్ పెనుభూతంలాంటిది కావున యువత ఆశపడి దానికి బలికావద్దని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఈ విషయమై ఎస్పీ మాట్లాడుతూ బెట్టింగ్‌లకు పాల్పడినా, ఇతరులను ప్రోత్సహించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెట్టింగ్‌లకు బలిఅవుతున్న వారిలో ఎక్కువ శాతం యువతే ఉంటున్నారన్నారు. బెట్టింగ్‌లో ఒక్కసారి ఆదాయం వచ్చినా అనేకసార్లు నష్టపోవటం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బెట్టింగ్‌లకు పాల్పడినా, అమాయకులను ఊబిలోకి లాగాలని చూసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. నిర్వాహకులను గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైన బెట్టింగ్‌లు జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.

గురుకుల పాఠశాలలో పారిశుధ్యం పరిశీలించిన కమిషనర్

బాపట్ల,మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అక్బర్‌పేట, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి శనివారం సందర్శించారు. పాఠశాలలో వంటశాలను పరిశీలించి పారిశుధ్య పనులు గురించి ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూర్యలంకరోడ్డులోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. చెంగల్రాయుడుతోటలోని శ్మశాన వాటికను పరిశీలించి శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. చీలురోడ్డు వద్ద రహదారికి ఇరువైపుల పారిశుధ్యాన్ని పరిశీలించి ప్రధాన రహదారులో ఎక్కడ చెత్తనిల్వలు లేకుండా చూడాలన్నారు. అనంతరం వార్డులలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న డ్రైనేజిల పూడికతీత పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్‌లు సీహెచ్ కరుణ, డి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి, నీటి పన్ను చెల్లించాలి : కమిషనర్

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : పట్టణ ప్రజలు 2024-2025 ఆర్థిక సంవత్సరానికి చెల్లించాల్సిన ఇంటి, నీటి పన్నులు, ఖాళీస్థలాల పన్నులు వెంటనే చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి తెలిపారు. వారం రోజులు మాత్రమే ఉన్నందున ఇంకా పన్ను చెల్లించని వారు వెంటనే మున్సిపల్ కార్యాలయంలో, వార్డుసచివాలయంలో, ఆన్‌లైన్‌లో పన్ను చెల్లించి తగిన రశీదు పొందాలన్నారు.

బీసీ కార్పొరేషన్ తీరు సరికాదు : కొక్కిలిగడ్డ

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : బీసీ కార్పొరేషన్ అధికారుల తీరుపై బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయమై శనివారం ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌లో నిర్వహించిన ఆదరణ పథకం ఫేస్-3 రాయితీ రుణాల మంజూరుపై అవగాహన సదస్సులో ఈడీ వెంకటేశ్వర్లు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. కనీసం బీసీలకు రాయితీ విధానాలపై అవగాహన కల్పించకుండా తూతూ మంత్రంగా 10 మంది నాయకులతో సంభాషణ చేసి శనివారం రిపోర్ట్ ఇవ్వాలని చెప్పటం సరికాదన్నారు. దీనిపై సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదికలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

చిరుధాన్యాల సాగుతో ఆరోగ్యాన్ని పండించవచ్చు

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : చిరుధాన్యాలసాగుతో ఆరోగ్యాన్ని పండించవచ్చు అని వ్యవసాయ వాతావరణ శాస్త్రవేత్త డాక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో సేంద్రియ చిరుధాన్యాలు-సాగు, సస్యరక్షణ, ఆరోగ్య ఉపయోగాలు, విలువ ఆధారిత ఉత్పత్తులపై శనివారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జన్యుశాస్త్ర విభాగ ప్రొఫెసర్ డాక్టర్ లాల్ అహ్మద్ అధ్యక్షత వహించగా డాక్టర్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సేంద్రియ పద్ధతితో చిరుధాన్యాలు పండించటం వల్ల ఎన్నో పోషకాలు లభిస్తాయని రైతులకు వివరించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ మిషన్ మెంబర్ డాక్టర్ మండవ శ్రీనివాసరావు, డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ ఎన్.కిరణ్‌కుమార్, ఎం.తుషార పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘననివాళి

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో శనివారం మహావీరులు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జనవిజ్ఞానవేదిక సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారి త్యాగచరిత్రను వివరించారు. కార్యక్రమానికి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీ బ్రహ్మం అధ్యక్షత వహించగా ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్రనాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాహితిభారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ, నాయకులు శ్రీహరిరావు, బొలగాని వెంకటేశ్వర్లు, జీవి.సుబ్రహ్మణ్యం, నాతం సూర్యనారాయణగుప్తా, షేక్.సుభానీ తదితరులు పాల్గొన్నారు.

పచ్చి మిరప లోడ్ వాహనం బోల్తా

కర్లపాలెం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని యాజలి గ్రామంలో జాతీయ రహదారిపై పచ్చి మిరప లోడ్‌తో వెళుతున్న టాటాఏసీ వాహనం బోల్తాపడిందని కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర తెలిపారు. ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని ఎస్ఐ వివరించారు.

వైసీపీ జెండాలు కాల్చివేత

అమృతలూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని కూచిపూడి - యడవూరు గ్రామాల మధ్య ఈ జెండాలను రహదారి వెంట గుర్తుతెలియని వ్యక్తులు వైసీపీ జెండాలను తగలబెట్టారు. అయితే అవి పూర్తిగా కాలిపోకుండా ఉండటాన్ని స్థానికులు గమనించారు. కాగా గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తీసుకువచ్చిన ప్రచార సామగ్రి అని కొంతమంది చర్చించుకుంటున్నారు.

మోడల్ స్కూల్ ఏర్పాటుకు నిరాకరించిన తల్లిదండ్రులు

వేమూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు శనివారం మండలంలోని పోతుమర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని నివేదిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవో మాట్లాడుతూ, పాఠశాలను మోడల్ స్కూల్‌గా ఎంపిక చేసేందుకు అర్హత ఉందని అయితే 6, 7 తరగతి విద్యార్థులను జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పంపాల్సి ఉంటుందన్నారు. అందుకు తల్లిదండ్రులు కమిటీ సభ్యులు నిరాకరించారు. దీంతో పాఠశాల స్థాయిని మోడల్ ప్రైమరీ స్థాయికి తగ్గిస్తూ ఆమోదించారు. అనంతరం ఆర్ పాఠశాల జంపని, డీఎఫ్ఎస్ పాఠశాల వేమూరు, ఎల్ఈ ప్రాథమిక పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా ఎంపిక చేసేందుకు తల్లిదండ్రులు కమిటీ సభ్యుల ఆమోదాన్ని పొందినట్లు ఎంఈవో తెలిపారు.

నేడు భట్టిప్రోలులో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

భట్టిప్రోలు (కొల్లూరు), మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : శంకర కంటి ఆసుపత్రి, కేఎస్‌కే విద్యా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విద్యా సంస్థ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కెఎస్‌కె విద్యా సంస్థ ఆవరణలో నిర్వహించే వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తారన్నారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డు, ఓటరు కార్డుల జిరాక్స్ కాపీలను వెంట తెచ్చుకోవాలన్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా శంకర కంటి ఆసుపత్రి, పెదకాకానిలో చికిత్స అందించడం జరుగుతుందన్నారు.

వేమూరులో చలివేంద్రం ప్రారంభం

వేమూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : రాయల్ ఇండస్ట్రీస్ వారి గంగోత్రి ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో వేమూరులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం తహసీల్దార్ సుశీల ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ, రాయల్ ఇండస్ట్రీస్ ప్రొప్రయిటర్ పాముల అనీల్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు శ్రీనివాసరావు, రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దేశ, విదేశాలలో జనరిక్ మెడిసిన్‌కు ఎంతో ప్రాధాన్యం

● నాట్కో ఫార్మా లిమిటెడ్ సీనియర్ జనరల్ మేనేజర్ వీరనారాయణ

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : దేశ, విదేశాలలో జనరిక్ మెడిసిన్‌కు ఎంతో ప్రాధాన్యత ఉందని, కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ పేరుతో దీనిని ప్రోత్సహిస్తున్నట్లు నాట్కో ఫార్మా లిమిటెడ్ సీనియర్ జనరల్ మేనేజర్ వి.వీరనారాయణ తెలిపారు. బాపట్ల ఫార్మశీ ప్రతిభోత్సవ్ ముగింపు వేడుకలు శనివారం జరిగాయి. ఉన్నత విద్యలో బంగారుపతకం సాధించిన కళాశాల పూర్వవిద్యార్థిని జి.వసంతలక్ష్మీ, బంగారుపతకం సాధించిన ఎన్‌సిసి విద్యార్థి ఎస్.శ్రీకాంత్‌లను ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోపాలకృష్ణమూర్తి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ముప్పలనేని శ్రీనివాసరావు, మానం నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరి దొడ్డపనేని వెంకయ్య చౌదరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేస్తున్న అతిథులు

మత్స్య సంపద, ఆక్వా సాగు పెంచటమే ప్రభుత్వ లక్ష్యం

● మత్స్యశాఖ రాష్ట్రకమిషనర్ రమాశంకర్‌నాయక్

బాపట్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మత్స్యసంపద, ఆక్వాసాగు పెంచటమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని మత్స్య శాఖ రాష్ట్ర కమిషనర్ రమాశంకర్‌నాయక్ తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన శనివారం కలెక్టరేట్‌కు చేరుకున్నారు. తొలిసారిగా జిల్లాకు వచ్చిన ఆయనకు కలెక్టర్ జె.వెంకటమురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్‌లు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లాలో ఉన్న రొయ్యలహేచరీలు, పాలీచీట్ యూనిట్‌లు, బయోఫ్లోక్ టెక్నాలజీతో నడిచే యూనిట్‌లు, రొయ్యల ఫామ్స్, ప్రాసెసింగ్ యూనిట్‌లను పరిశీలించారు. వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు బి.కృష్ణకిషోర్, మత్స్యశాఖాధికారులు, ఆక్వాచెరువులు, ప్రాసెసింగ్‌యూనిట్‌ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ జె.వెంకటమురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్‌లతో సమావేశమైన మత్స్యశాఖ రాష్ట్రకమిషనర్ రమాశంకర్‌నాయక్

25న క్రెడిట్ క్యాంప్

కర్లపాలెం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలో రుణాల కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న బీసీ, ఈబీసీ, కాపు, తెలగ కులస్తులకు ఈనెల 25న మండల పరిషత్ కార్యాలయంలో క్రెడిట్ క్యాంప్ ప్రారంభమౌతుందని ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు తెలిపారు. క్రెడిట్ క్యాంపునకు వచ్చేటప్పుడు ఆన్‌లైన్ దరఖాస్తు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాలన్నారు.

కుటుంబ సాధికార సర్వే సారధులను నియమించాలి

● నియోజకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని గ్రామాల్లో వారంలోగా కుటుంబ సాధికార సర్వే సారధులను నియమించాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచించారు. వేమూరులోని టీడీపీ కార్యాలయంలో శనివారం పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. బాపట్ల పార్లమెంటరీ స్థాయి పార్టీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కుటుంబ సాధికార సర్వే నిర్వహణకు ప్రతి 60 మంది ఓటర్ల పరిధిలో ఒక పురుషుడు ఒక మహిళ సారధులను నియమించాల్సి ఉందన్నారు. త్వరలో గ్రామస్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో సత్సంబంధాలు ఉన్న ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్‌కు ఈ నెల 25, 26 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో వేమూరు ఎన్టీఆర్ పురవేదిక వద్ద పెద్ద ఎత్తున అభినందన సత్కార సభను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 29న టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. సమావేశంలో పార్టీ పరిశీలకులు వంగా సాంబిరెడ్డి, మైనేని రత్నప్రసాద్, దండే వెంకటసుబ్బారావు, తూనుగుంట్ల సాయిబాబా, అమ్మిశెట్టి కిషోర్‌బాబు, శివారెడ్డి, యల్లారెడ్డి, డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, గొట్టిపాటి భానుగంగాధర్, శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు. ఐదు మండలాల పరిధిలోని వివిధ స్థాయిల పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

చుండూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శనివారం గుంటూరు క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందించారు. వివిధ అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న బాధితులకు వైద్య చికిత్స కోసం రూ.3.59 లక్షల చెక్కులను అందించారు. మండలంలోని తొట్టెంపూడికి చెందిన తాడిబోయిన రిషికేష్‌కి లివర్ చికిత్స నిమిత్తం రూ.1.74 లక్షలు, మోదుకూరు చెందిన అన్నపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి రూ.1.09 లక్షలు, చుండూరుకు చెందిన మోదుకూరు వెంకటేశ్వర్లుకు రూ.43 వేలు, పెనుగుదురుపాడుకు చెందిన మంచాల భాస్కరరావుకు రూ.32 వేలు వంతున చెక్కులను అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే ఆనందబాబుకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

కొమరవోలు-కళ్ళిఫలం డ్రెయిన్‌పై వంతెన నిర్మాణం

● 15 గ్రామాలకు రాకపోకలకు వీలు ● మంత్రి అనగాని నిధులు మంజూరు



పూజలు చేస్తున్న అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : తీర ప్రాంతంలో 20 గ్రామాల రాకపోకలకు మూడు దశాబ్ధాల ప్రజల కల మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో తీరనున్నది. నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి పంచాయతీ కొమరవోలు నుంచి కళ్ళిఫలం వెళ్ళే రేపల్లె మెయిన్ డ్రెయిన్‌పై బ్రిడ్జి నిర్మాణానికి రూ.6కోట్ల 40లక్షలు, రెండు వైపులా అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులను మంత్రి అనగాని సత్యప్రసాద్ మంజూరు చేయించారు. వంతెన నిర్మాణ పనులకు శనివారం మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 గ్రామాలు కలిపే వంతెన కోసం ఎన్నో ఏళ్ళుగా ప్రజలు ఎదురుచూస్తున్నారని, గత ప్రభుత్వంలో కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. టీడీపీ ప్రభుత్వ కూటమి అధికారంలోకి వచ్చి పదినెలలలోపే వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, నిజాంపట్నం జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, టీడీపీ నాయకులు రాగం కల్యాణ్, నల్లపాటి యల్లయ్య, డ్రెయినేజీ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీవాసులకు సదుపాయాలు కల్పించాలి

రేపల్లె, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 18వవార్డులో నెలకొల్పిన జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని రేపల్లె పట్టణ సీపీఎం కార్యదర్శి సీహెచ్ మణిలాల్ అన్నారు. పట్టణంలోని 18వవార్డులో ఉన్న జగనన్నకాలనీలోని వసతులను శనివారం అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన జగనన్న కాలనీలో కనీసం రహదారులు, డ్రెయిన్‌లు, తాగునీటి సదుపాయాలు కల్పించలేదని, ఈ ప్రభుత్వమైనా ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఆగిపోయిన టిడ్కో గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో పూర్తి స్థాయిలో తాగునీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈనెల 24న మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ సమస్యల అర్జీలతో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు కె.రమేష్, డి.అగస్టిన్, యూ.రామకృష్ణ, కె.ఆశీర్వాదం, కేవీ లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

మద్యం షాపుల ఏర్పాటులో నిబంధనలు పాటించాలి : సీపీఎం

రేపల్లె, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు విరుద్దంగా దేవాలయాలు, పాఠశాలల వద్ద మద్యం షాపులు ఏర్పాటు చేస్తే అడ్డుకుంటామని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద శనివారం సీపీఎం నాయకులు, ప్రజాసంఘాల వారు మద్యం షాపులు నిలిపివేయాలని నిరసన తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సీఐ దివాకర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ హైవే రోడ్డు ముఖద్వారానికి సుమారు 70 మీటర్ల వ్యవధి మాత్రమే ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో మద్యం షాపు ఏర్పాటు చేయటానికి సిద్ధమవుతున్నారని నిబంధనలకు విరుద్ధంగా మద్యంషాపులు ఏర్పాటు చేస్తే ఆందోళనకు దిగుతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం విద్యార్థి సామాజిక నాయకులు కె.రమేష్, వై.కిషోర్, వై.నవీన్, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పరిరక్షణకు పంట కుంటలు దోహదం : ఎంపీపీ



పంట కుంట శంకుస్థాపనలో పాల్గొన్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీవో తదితరులు

భట్టిప్రోలు (కొల్లూరు), మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : భూగర్భ జలాల పరిరక్షణకు పంటకుంటలు దోహదపడతాయని ఎంపీపీ డివి లలిత కుమారి అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం భట్టిప్రోలు పరిధిలోని దేవదాయ భూముల్లో పంట కుంటల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీపీతోపాటు జడ్పీటీసీ ఉదయభాస్కరి, ఎంపీడీవో ఎస్.వెంకటరమణ పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ మహాత్మాగాంధీ పథకం ద్వారా పంట కుంటల నిర్మాణం చేసుకునే వారికి రూ.50 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. మండలానికి 165 పంట కుంటల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయని, ఆయా లక్ష్యాలను జూన్ నెలలోగా సిబ్బంది పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ దారా రవికిరణ్మయి, ఏపీవో శివపార్వతి, రైతులు పాల్గొన్నారు.

చిరుజల్లులతో ఉలిక్కి పడ్డ రైతాంగం

కొల్లూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : చిరు జల్లులతో రైతాంగం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. శనివారం మధ్యాహ్నం కొల్లూరులో ఆకస్మాత్తుగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని ఆకాశం మేఘావృతమై జల్లులు పడ్డాయి. దీంతో జొన్న, మొక్కజొన్న రైతులు, ఇటుక ఉత్పత్తిదారులు పొలాలు, ఇటుక కల్లాలకు పరుగులు తీశారు. ఇంతలోపే జల్లులు ఆగిపోయి వాతావరణం సాధారణ స్థితికి రావడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.



ప్రింటింగ్ యూనిట్ విభాగాన్ని పరిశీలిస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, చిత్రంలో డీజీఎం సూదా రామచంద్రరావు, ఎడిషన్ ఇన్‌చార్జి సూర్యదేవర సాంబశివరావు, బ్యూరో ఇన్‌చార్జి గింజుపల్లి భాస్కరరావు తదితరులు



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా శనివారం గుంటూరులోని వెంగళాయపాలెం యూనిట్ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. పెద్దసంఖ్యలో పాఠకులు, ఏజంట్లు తరలిరాగా కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిలు చందాదారులు పంపిన వేలాది కూపన్ల నుంచి విజేతలను ఎంపిక చేశారు. విజేతలకు స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలపగా.. వారు అమితానందం చెందారు. మొదటి మూడు బహుమతులతో పాటు 125 మందికి కన్సోలేషన్ బహుమతులకు డ్రా తీశారు. యూనిట్ మొదటి బహుమతిగా మోటార్ బైక్, రెండో బహుమతిగా 185 లీటర్ల రిఫ్రిజిరేటర్, మూడో బహుమతిగా 32 అంగుళాల కలర్ టీవీని పాఠకులు దక్కించుకున్నారు.

-గుంటూరు - ఆంధ్రజ్యోతి



కన్సోలేషన్ విజేతల లక్కీడ్రా తీస్తున్న ప్రముఖ హోమియో వైద్యుడు ఓవీ రమణ



కన్సోలేషన్ విజేతల లక్కీడ్రా తీస్తున్న ఆంధ్రజ్యోతి ఉద్యోగులు

కన్సోలేషన్ బహుమతుల వివరాలు

క్రస	విజేత పేరు	ఊరిపేరు	మండలం
1	మారెళ్ళ హృషిత	విద్యానగర్	గుంటూరు
2	పడమట బాలాజీ	కోనేటిపురం	భట్టిప్రోలు
3	కాలంగి కిన్నరేశ్వర గుప్తా	కన్నావారితోట	గుంటూరు
4	కోగంటి యుగంధర్ సాయి	క్రాప	కొల్లూరు
5	తడికమల్లి శ్రీనివాసరావు	రేపల్లె	రేపల్లె
6	ఆకురాతి లీలా వెంకటకృష్ణ	ఫిరంగిపురం	ఫిరంగిపురం
7	షేక్ జానీ బాషా	బొల్లాపల్లి	బొల్లాపల్లి
8	పూట్ల ఆంజనేయులు	మంగళగిరి	మంగళగిరి
9	శ్రీ రామినేని రాజేష్	బుచ్చయ్యపాలెం	పెదకూరపాడు
10	యామసాని కాశయ్య	నెహ్రూనగర్,	మాచర్ల
11	బి. వంశీ	కర్లపూడి	అమరావతి
12	తుమ్మల కోటేశ్వరరావు	నారాకోడూరు	చేబ్రోలు
13	మన్నే శివ నారాయణ	రెంటచింతల	రెంటచింతల
14	మాచవరపు శ్రీనివాసరావు	పి.టి.పర్రు	పొన్నూరు
15	మేడూరు యోగానంద శేఖర్	అమృతలూరు	అమృతలూరు
16	ఉదయగిరి సిరి	శావల్యాపురం	శావల్యాపురం
17	పులుకూరి లక్ష్మీనారాయణ	ఎ. ముప్పాళ్ళ	ఈపూరు
18	కళ్ళం రామాంజిరెడ్డి	శిరిగిరిపాడు	వెల్దుర్తి
19	అనంత నరశింహారావు	వెంకటకృష్ణాపురం	పెదకాకాని
20	మేడసాని రమేష్ బాబు	చంద్రమౌళినగర్	గుంటూరు
21	సూరపనేని పడిగేశ్వరరావు	మాచర్ల	మాచర్ల
22	వి. లవకిషోర్	ముత్యాలరెడ్డినగర్	గుంటూరు
23	టి.పద్మ	పెదగొట్టిపాడు	ప్రత్తిపాడు
24	డి. హన్విక్	రామిరెడ్డినగర్	గుంటూరు
25	టి. శ్రీహరి	జొన్నలగడ్డ	నర్సరావుపేట
26	కె. చినసింగయ్య	నగరాలు	గుంటూరు
27	ఉప్పలపాటి శివరంజని	పెదకూరపాడు	పెదకూరపాడు
28	పుసులూరి సతీష్	శాఖమూరు	తుళ్ళూరు
29	ఇన్నగంటి సింగారావు	అప్పికట్ల	బాపట్ల
30	గద్దె నరశింహారావు	జె.కె.సి. రోడ్డు	గుంటూరు
31	సాగి కోటయ్య శాస్త్రి	పరగటిచర్ల	రొంపిచర్ల
32	గోగినేని సుమంత్	నిడుబ్రోలు	పొన్నూరు
33	రావిపూడి నాగేశ్వరరావు	కుంచనపల్లి	తాడేపల్లి
34	యస్. కె. గౌస్య	అమరావతి	అమరావతి
35	బి. శివాడి లక్ష్మి	కె.వి.పి. కాలని	గుంటూరు
36	సి.హెచ్. శివకృష్ణ	అరండల్‌పేట	గుంటూరు
37	సజ్జల రవీంద్ర	చావలి	వేమూరు
38	కేశం బాలకోటేశ్వరరావు	నల్లపాడు	గుంటూరు
39	పి. హర్షద్ ఖాన్	పిడుగురాళ్ళ	పిడుగురాళ్ళ
40	పిన్నమనేని చౌడేశ్వరరావు	తక్కెళ్ళపాడు	పెదకాకాని
41	గోళ్ళ ఆలేఖ్య	నడికూడి	దాచేపల్లి
42	అరవపల్లి సురేష్ బాబు	నల్లచెరువు	గుంటూరు
43	కంతేటి బ్రహ్మయ్య	తుళ్లూరు	తుళ్లూరు
44	వల్లగట్ల సామ్రాజ్యం	పెదచెరువు	నర్సరావుపేట
45	గింజుపల్లి సాంబశివరావు	ప్రత్తిపాడు	ప్రత్తిపాడు
46	యలవర్తి శ్రీనివాసరావు	వినుకొండ	వినుకొండ
47	బొమ్మిశెట్టి జయసూర్య	నంబూరు	పెదకాకాని
48	పూల వెంకటేశ్వర్లు	శ్రీనివాసనగర్	నర్సరావుపేట
49	స్వర్ణం వెంకటేశ్వర్లు	తాడికొండ	తాడికొండ
50	పుల్లగూర తిలక్	కొల్లిపర	కొల్లిపర
51	కాట్రగడ్డ నాగేంద్ర ప్రసాద్	తెనాలి	తెనాలి
52	షేక్ తాజఅహ్మద్	అచ్చంపేట	అచ్చంపేట
53	నంబూరు శ్రీనివాసరావు	పెదపరిమి	తుళ్లూరు
54	కానుగంటి జానయ్య	అనుపాలెం	రాజుపాలెం
55	సయ్యద్ జిలాని	పాతగుంటూరు	గుంటూరు
56	మండవ మురళీకృష్ణ	సుబ్బయ్యతోట	చిలకలూరిపేట
57	కుర్రా ధీరజ్	బాపట్ల	బాపట్ల
58	తాతా ఉమామహేశ్వరరావు	పొన్నూరు	పొన్నూరు
59	దేవరపల్లి రాజశేఖర్	పేరేచర్ల	మేడికొండూరు
60	కె. రాజశేఖర్	నిడమర్రు	మంగళగిరి
61	యస్. విజయప్రకాశ్	చెరుకుపల్లి	చెరుకుపల్లి
62	మన్నెం వెంకటనాగబాబు	రేపల్లె	రేపల్లె
63	కోటిపల్లి శ్రీనివాస్	ఐతానగర్	తెనాలి
64	బి. అరుణ్‌కుమార్	పొన్నూరు	పొన్నూరు
65	గుండిమెడ శ్రీ మేరీ సౌమ్య	చిలువూరు	దుగ్గిరాల
66	కోట అరుణ్‌బాబు	కొరిటెపాడు	గుంటూరు
67	ఆరేటి అనురధ్	శావల్యాపురం	శావల్యాపురం
68	పరచూరి రవీంద్రబాబు	ఏ.టి. అగ్రహారం	గుంటూరు
69	వీరపల్లి నరసమ్మ	కుంకలగుంట	నకరికల్లు
70	పూజల ఏడుకొండలు	88 తాళ్ళూరు	క్రోసూరు
71	కొత్తా చెంచయ్య	ముత్తంశెట్టిపాలెం	తెనాలి
72	దామినేని శ్రీనివాసరావు శిరీషా	నాదెండ్ల	నాదెండ్ల
73	దార్ల నాగమురళి	విజయపురికాలని	గుంటూరు
74	నీలం లక్ష్మి స్వాతి	పాత గుంటూరు	గుంటూరు
75	బలుసుపాటి వెంకటసుబ్బయ్య	భీమవరం	సత్తెనపల్లి
76	యస్.కె.అబ్దుల్ జిలాని	బ్రాడీపేట	గుంటూరు
77	షేక్. మహ్మద్ రఫీ	క్రోసూరు	క్రోసూరు
78	మాచర్ల ఈశ్వరమ్మ	మాచర్ల	మాచర్ల
79	పందిరి నాగరాజు	కృష్ణనగర్	గుంటూరు
80	గోరంట్ల వీరాంజనేయులు	లక్ష్మీనగర్	గుంటూరు
81	దోర్రెడ్ల పూర్ణచంద్రరావు	సత్తెనపల్లి	సత్తెనపల్లి
82	షేక్. షర్మిల	ఉప్పలపాడు	పెదకాకాని
83	యర్రం వెంకట్రావు	దొండపాడు	నర్సరావుపేట
84	గజని రామకృమకృష్ణసాయి	రైలుపేట	బాపట్ల
85	పోసా రామలక్ష్మీ తిరపతమ్మ	వినుకొండ	వినుకొండ
86	కాకర్ల వీరరాఘవరావు	అంగలకుదురు	తెనాలి
87	ఎ. శ్రీనివాసరావు	మారుతీనగర్	గుంటూరు
88	మేడేపల్లి మనోజ్‌కుమార్	వసంతరాయపురం	గుంటూరు
89	శానం సుధాకర్	యస్.సి. కాలని	నల్లపాడు
90	ఆలపాటి అంకారావు	గూడవల్లి	చెరుకుపల్లి
91	వి. వరలక్ష్మణరావు	కారంపూడి	కారంపూడి
92	ముప్పా సాంబశివరావు	అనంతవరప్పాడు	వట్టిచెరుకూరు
93	పల్లపోతు వాగ్దేవి	నెహ్రూనగర్	గుంటూరు
94	నవాల కోటేశ్వరరావు	అప్పాపురం	కాకుమాను
95	చిన్నం రవళి	సత్తెనపల్లి	సత్తెనపలి
96	అత్తలూరి లక్ష్మీనరసమ్మ	గుజ్జనగుండ్ల	గుంటూరు
97	పఠాన్ మక్బుల్ ఆలీఖాన్	పొన్నెకల్లు	తాడికొండ
98	గుండె ఉషారాణి	మంగళగిరి	మంగళగిరి
99	శానంపూడి హరిబాబు	ప్రకాష్‌నగర్	నర్సరావుపేట
100	కె. ఉమామహేశ్వరాచారి	పిడుగురాళ్ళ	పిడుగురాళ్ళ
101	కొతవరపు శ్రీనివాసరావు	బాలాజీనగర్	మంగళగిరి
102	రామిశెట్టి లక్ష్మీ చంద్రశేఖర్	చిలకలూరిపేట	చిలకలూరిపేట
103	సొంగ ఏసుదాసు	కర్లపాలెం	కర్లపాలెం
104	షేక్. సైదా	పమిడిపాడు	నర్సరావుపేట
105	మద్దిబోయిన కుమారస్వామి	పాతగుంటూరు	గుంటూరు
106	శ్రీ ఆదిలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్	వినుకొండ	వినుకొండ
107	గోకరాజు సీతారామరాజు	ఖాజీపాలెం	పిట్టలవానిపాలెం
108	షేక్ అబ్దుల్లా	దాచేపల్లి	దాచేపల్లి
109	డి. సుజాత	గణపవరం	నాదెండ్ల
110	నాగుబంది రమేష్	గురజాల	గురజాల
111	లక్కు వెంకటేశ్వర రెడ్డి	కుంకలకుంట	నకరికల్లు
112	తండా సౌమ్య	కారంపూడి	కారంపూడి
113	గంగా నర్మద	ధరణికోట	అమరావతి
114	బి. నాగేశ్వరరావు	సంగడిగుంట	గుంటూరు
115	పెండ్యాల జగన్‌మోహనరావు	పాలపర్రు	పెదనందిపాడు
116	బండారుపల్లి జగన్‌మోహనరావు	సాతులూరు	నాదెండ్ల
117	కొమరశెట్టి వెంకటేశ్వర్లు	నారాయణపురం	దాచేపల్లి
118	వీరమాచనేని వెంకటేశ్వరరావు	సంగంజాగర్లమూడి	తెనాలి
119	ఏ.వి. కృష్ణారావు	మంత్రిపాలెం	నగరం
120	సీదా యస్విని	నాజర్‌పేట	తెనాలి
121	మానస బండ్లమూడి	రెడ్డిపాలెం	గుంటూరు
122	షేక్ గాలీబ్‌సాహెబ్	కొప్పురావూరు	పెదకాకాని
123	అద్దేపల్లి పోతురాజు	ఖాజీపాలెం	పిట్టలవానిపాలెం
124	పరిశపోగు అనిత	బడేపురం	తాడికొండ
125	గారపాటి ప్రసాద్	నవులూరు	మంగళగిరి

పేదల ఆరాధ్య దైవం ఎన్‌టీఆర్

విగ్రహాల ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యేలు

అమరావతి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) ఉమ్మడి రాష్ట్రంలో పేదల సంక్షేమానికి కృషి చేసిన మహానుభావుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నెమలికల్లు గ్రామంలో జరిగిన ఎన్‌టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాష్యం ప్రవీణ్‌తోపాటు గన్నవరం, గుడివాడ, చీరాల ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, మద్దులూరి మాలకొండయ్య, టీటీడీ బోర్డు సభ్యులు ఎన్ నర్సిరెడ్డి, టీడీపీ తెలంగాణ మాజీ అధ్యక్షులు బీ నరసింహులు ముఖ్యఅతిథులుగా పాల్గొని యాదవ యూత్, టీడీపీ గ్రామ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు ఎన్‌టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించారు. నాయకులకు గ్రామస్థులు, మహిళలు ఘన స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. విగ్రహాలతో పాటు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ముఖద్వారం, రూ.6 లక్షలతో నిర్మించిన దుకాణ సముదాయం, రూ.లక్షతో నిర్మించిన బస్ షెల్టర్, రూ.4 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రెయిన్స్ రూ. 2కోట్లతో నిర్మించిన నెమలికల్లు-మండెపూడి బీటీ రోడ్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ ఆదర్శంగా రాజకీయాల్లోకి వచ్చానని అదే స్ఫూర్తితో పేదల సంక్షేమానికి ప్రజాసమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ అంటే ఎన్‌టీఆర్ గుర్తుకు రావాలని గడ్డం గ్యాంగ్ కాదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన అక్రమాలు నేడు ఒక్కొక్కరిని జైలు పాలు చేస్తున్నాయని, త్వరలో కొడాలి నాని కూడా జైలుకు వెళ్లడం తప్పదన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ కిలో బియ్యం రెండు రూపాయలు, మహిళలకు ఆస్తిలో సమాన వాటా అమలు చేసిన మహానుభావుడు ఎన్‌టీఆర్ అన్నారు. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గ్రామంలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. టీటీడీ బోర్డు సభ్యులు ఎన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి, ఎందరికో రాజకీయ జన్మను ఇచ్చిన కారణ జన్ముడు ఎన్‌టీఆర్ అని కొనియాడారు. అనంతరం అతిథులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ మాజీ అధ్యక్షుడు బీ నరసింహులు, బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ గంగాధర్, టీడీపీ ఐదు మండలాల అధ్యక్షులు, ఎంపీపీ ఎం హనుమంతరావు, కే వసంతరావుతో పాటు స్థానిక నాయకులు యడ్లపల్లి రాము, బుచ్చిరెడ్డి, పరంధామయ్య ఎంపీడీవో శివపార్వతి, డీఈ వాణీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, మద్దులూరి మాలకొండయ్య తదితరులు

నృసింహుని దర్శించుకున్న మోహనకృష్ణ



దిగువ సన్నిధిలో పూజలు చేస్తున్న నందమూరి మోహనకృష్ణ

మంగళగిరి సిటీ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు తనయుడు, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ నందమూరి మోహనకృష్ణ శనివారం మంగళాద్రి క్షేత్రాన్ని దర్శించారు. దిగువ సన్నిధిలోని తూర్పు రాజగోపురం వద్ద దేవస్థానం అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ లక్ష్మీనృసింహస్వామి, శ్రీ రాజ్యలక్ష్మీ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనరు, ఆలయ ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డి నృసింహుని చిత్రపటంతో కూడిన జ్ఞాపికను మోహనకృష్ణకు బహూకరించారు.

మంగళగిరిలో.. అభివృద్ధి పరుగులు

రూ.2 వేల కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు

స్వచ్ఛ మంగళగిరే లక్ష్యంగా లోకేశ్ అడుగులు



ఎంటీఎంసీ ప్రధాన కార్యాలయం



(ఆంధ్రజ్యోతి, మంగళగిరి)

మంగళగిరికి మంచి రోజులొచ్చాయ్! వచ్చే ఏడాదిలోగా ఆదర్శ నియోజకవర్గంగా.. స్వచ్ఛ మంగళగిరిగా ఆవిర్భవించబోతుంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికలను మంత్రి నారా లోకేశ్ పట్టుదలతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఏడాదిన్నరలోగా మంగళగిరి నియోజకవర్గంలో రమారమి రూ.2 వేల కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలను జరిపించేలా కార్యాచరణను మొదలుపెట్టారు. దేశం మొత్తం చూసేలా మంగళగిరి అభివృద్ధిపై తన మార్కు ఉంటుందోని గతంలో చెప్పినట్లు లోకేశ్ చేసి చూపించబోతున్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలో సుమారు రూ 1726 కోట్లకు పైగా పలు అభివృద్ధి కార్యక్రమాలను రెండు మాసాల్లోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మంగళాద్రి లక్ష్మీనృసింహస్వామి దేవస్థానాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేసేందుకురూ.150 కోట్ల ప్రతిపాదనలతో మాస్టర్‌ప్లాన్‌ను రూపొందిస్తున్నారు. వీటికన్నా ముందు చినకాకాని వద్ద రూ.53 కోటతో వంద పడకల ప్రభుత్వాస్పత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇచ్చిన మాట కోసం లోకేశ్ మంగళగిరికి నిధుల వరదను పారిస్తున్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలో వివిధ ప్రాజెక్టుల అమలు కోసం సుమారు రూ.1726 కోట్లను ఖర్చు చేసేలా కార్యక్రమాన్ని వచ్చే మే నెల నుంచే చేపడుతున్నారు. ఈ భారీ ప్రాజెక్టుల అమలుకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇటీవలే మంత్రి లోకేశ్ ఉండవల్లిలోని తన నివాసంలో పురపాలకశాఖమంత్రి నారాయణ, ఇతర మున్సిపల్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ పనును వచ్చే మే నెలకల్లా ప్రారంభించి 18 మాసాల్లోగా పూర్తి చేయాలని లక్ష్యం నిర్ణయించారు.

ప్రతిష్ఠాత్మకంగా యూజీడి పనులు

మంగళగిరి అంతటా రూ.983 కోట్లతో భూగర్భ డ్రెయినేజి వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులను వచ్చే మేలో ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని లోకేశ్ స్పష్టం చేశారు. వెంటనే టెండర్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఎంటీఎంసి పరిధిలో మొత్తం 540 కిలోమీటర్ల మేర ఈ పనులను చేపడతారు. రాజధాని పరిధిలోని గ్రామాలను ప్రస్తుత యూజీడీ పనుల నుంచి మినహాయిస్తారు. పదేపదే రోడ్లను తవ్వాల్సిన అవసరం లేకుండా ఒకేమారు అన్నీ భూగర్భయుత పనులన్నింటిని జరిపించేయాలని లోకేశ్ అధికారులకు స్పష్టం చేశారు. దీనివల్ల ఖర్చు తగ్గడంతో పాటు ప్రజలకు చికాకు కూడా తప్పుతుందన్నారు. యూజీడీ పనులకు తోడు భూగర్భంలోనే తాగునీటి పైప్‌లైన్లు, గ్యాస్‌లైన్లు, విద్యుత్‌లైన్లు వేసేలా చర్యలు చేపడుతున్నట్టు లోకేశ్ తెలిపారు. మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాలతో పాటు విలీన గ్రామాలలో కూడా ఆయా పనులను ఏకకాలంలో చేపడతారు. యూజీడీ పనులు పూర్తయిన వెంటనే రోడ్లను పునర్నిర్మించేందుకు రూ.192 కోట్లతో యాక్షన్‌ప్లాన్‌ను సిద్ధం చేశారు. ఆయా అభివృద్ధి పనులకు హామ్(హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో యాభై శాతం, ఏపీ సీఆర్‌డీఏ నుంచి 25 శాతం, యూఎల్‌బీ నిధుల నుంచి 25 శాతం నిధులను సమీకరించనున్నారు.

రూ.414 కోట్లతో తాగునీటి పథకం

2040 నాటికి ఎంటీఎంసీ పరిధిలోని జనాభా సుమారు 4,33,000గా అంచనా వేస్తూ వారి తాగునీటి అవసరాల నిమిత్తం తాగునీటి పంపిణీ వ్యవస్థ ఏర్పాటుకు లోకేశ్ పథకరచన చేశారు. దీని ప్రకారం ప్రస్తుతం మంగళగిరిలోని 10 ఎంఎల్‌డీ తాగునీటి ప్లాంటుకు తోడు అదనంగా మరో 78 ఎంఎల్‌డీ ప్లాంటును సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం రూ.414.93 కోట్లు ఖర్చు కాగలవని అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.252 కోట్లు, అమృత్ పథకం కింద రూ.51 కోట్లు పొందేలా పురపాలకశాఖ రూటుమ్యాప్‌ను సిద్ధం చేసింది. విలీన గ్రామాలకు సంబంధించి చేపట్టే తాగునీటి పథకం పనులకురూ.111 కోట్లు ఖర్చు కానున్నాయి. తాడేపల్లి పీడబ్ల్యూడి వర్కుషాపు వద్ద జీఎల్‌ఎస్ఆర్(గ్రౌండు లెవల్ సర్వీస్ రిజర్వాయర్), మంగళగిరి గండాలయపేట వద్ద మరో జీఎల్‌ఎస్‌ఆర్‌ను నిర్మిస్తారు. ఇవిగాక ఎంటీఎంసి పరిధిలో మొత్తం 22 ఈఎల్‌ఎస్‌ఆర్ (ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్)లను నిర్మిస్తారు. 436 కిలోమీటర్ల మేర తాగునీటి పైప్‌లైన్లను కొత్తగా ఏర్పాటు చేయనున్నారు.

రూ.137 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లు

నగరంలో వరద నీటి మళ్లింపు కోసం రూ.137 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లను మూడు అడుగుల లోతులో నిర్మించనున్నారు. మంగళగిరి, బ్రహ్మానందపురం, ఎర్రబాలెం, తాడేపల్లి, సీతానగరం కొండలనుంచి వచ్చే వరద జలాలను సురక్షితంగా తరలించేలా డ్రెయిన్లను ముందుచూపుతో 72 కిలోమీటర్ల పొడవున ఏర్పాటు చేయనున్నారు.



టీడీపీ అద్దంకి మండల అధ్యక్షుడు కరారి నాగేశ్వరరావును పరామర్శిస్తున్న మంత్రి రవికుమార్

పలువురికి మంత్రి రవికుమార్ పరామర్శ

అద్దంకి, మార్చి22(ఆంధ్రజ్యోతి): గుండె శస్త్ర చికిత్సలు చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఇద్దరు టీడీపీ నేతలను విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం పరామర్శించారు. మండలంలోని కలవకూరులో టీడీపీ మండల అధ్యక్షుడు కరారి నాగేశ్వరరావు, అద్దంకి పట్టణంలో టీడీపీ ఆర్యవైశ్య నేత గట్టుపల్లి రామారావులు ఇటీవల గుండె శస్త్ర చికిత్సలు చేయించుకొని విశ్రాంతి తీసుకుంటుండగా మంత్రి రవికుమార్ శనివారం ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. గరటయ్యకాలనీలో భువనగిరి వెంకటేశ్వర్లు దశదిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ నేతలు కరి పరమేష్, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కాకాని అశోక్, కోనేటి అనిల్, నందిరెడ్డి శ్రీనివాసరావు, కుందారపు రామారావు, లహరి తదితరులు ఉన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సై వెంకటేశ్వర్లు

చలివేంద్రం ప్రారంభం

వేటపాలెం(చీరాల), మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : వృత్తి రీత్యా కఠోరంగా వ్యవహరించే పోలీసులు మనసు కూడా సున్నితంగా ఉంటుందని, వారికి మానవతా విలువలు, సాయంచేసే గుణం ఉంటుందని రూరల్ సీఐ శేషగిరిరావు అన్నారు. స్టేషన్ ఎదురుగా ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ రహదారిలో రాకపోకలు సాగించే వారికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన పెంచుకోవాలి

మేదరమెట్ల, మార్చి 22(ఆంధ్రజ్యోతి): హెచ్‌ఐవీపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బీవీ సాగర్ అన్నారు. శనివారం మేదరమెట్లలో హెచ్‌ఐవీపై అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సురక్షిత లైంగిక అలవాట్లతో పాటు అవగాహనతో నివారణ సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల ప్రోగ్రాం మేనేజర్ కోటేశ్వరరావు, అనిల్‌కుమార్, దుర్గా, సామ్రాజ్యం, కృష్ణవేణి , మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



పర్చూరు రోడ్డులో ఇలా ప్రమాదపు అంచున ఆటోలో ప్రయాణిస్తున్న చిన్నారులు

పట్టుజారితే అంతే...

నిత్యం పరిమితికి మించిన ప్రయాణికులతో ఆటోలు రాకపోకలు సాగిస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో ఏదో ఓచోట ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలను కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నిత్యం ప్రధాన రోడ్డులో సైతం ఈ దృశ్యాలు కంట పడుతున్నా ఇది తమ పనికాదన్న చందాన పోలీసులు వ్యవహరిస్తున్నారు. దీంతో ఆటోవాలాలకు అడ్డు అదుపులేకుండా పోయింది. చిన్నారులను సైతం పరిమితికి మించి ఇలా ఆటోలో ప్రయాణాలు సాగిస్తున్న దృశ్యం శనివారం ఆంధ్రజ్యోతికి కనిపించింది.

- ఆంధ్రజ్యోతి, పర్చూరు

స్కూల్ గ్రాంటు నిధుల వినియోగంలో నిర్లక్ష్యం

- రూ.9లక్షలు వెనక్కు వెళ్లే ప్రమాదం
- జిల్లాలో 87 పాఠశాలల నిర్వాకం

ఒంగోలు విద్య, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కాంపోజిట్ స్కూలు గ్రాంటు విడుదల చేయకపోతే పాఠశాలల నిర్వహణ ఎలా అని ప్రధానోపాధ్యాయులు గతంలో గగ్గోలు పెట్టారు. తీరా విడుదల చేస్తే నిధుల వినియోగించడంలో నిర్లక్ష్యం చేశారు. దాంతో 87 పాఠశాలలకు విడుదల చేసి సుమారు రూ.9లక్షల నిధులు వెనక్కు వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. నెలాఖరులోగా ఆ నిధులను వినియోగించకపోతే ఆ మొత్తాలను పాఠశాలలు వదులుకోవాల్సిందే. ప్రభుత్వ రంగంలోని 1 నుంచి 12 తరగతులకు విద్యార్థులు ఉన్న విద్యా సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంపోజిట్ స్కూలు గ్రాంటు పేరుతో మౌలిక వసతులకు నిధులు విడుదల చేస్తున్నాయి. ఆయా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని నిధులు విడుదల చేస్తారు. 2023-24 విద్యాసంవత్సరంలో జిల్లాలోని పాఠశాలలకు ఈ నిధుల కింద ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. ప్రస్తుత విద్యా సం వత్సరంలో రాష్ట్రప్రభుత్వం పాఠశాలలకు రావాల్సిన కాంపోజిట్ గ్రాంటులో 50శాతం విడుదల చేసింది. గత ఏడాది నిధులు లేక పాఠశాలలు కనీస అవసరాలకు తమ జేబులోని డబ్బులు పెట్టామని గగ్గోలు పెట్టిన హెచ్‌ఎంలు ఈ ఏడాది నిధులు జమ కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలో పాఠశాలలకు సమగ్ర శిక్ష ద్వారా రూ.2.81కోట్లు విడుదల చేశారు. ఈ నిధులను పాఠశాల హెచ్‌ఎం, ఎస్ఎంసీ జాయింట్ బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు. ఈ నిధులు వినియోగానికి సంబంధించి ఎస్ఎంసీ సమావేశంలో చర్చించి తీర్మానాలు చేయాలి. వాటికి అనుగుణంగా చేపట్టే పనులు, కొనుగోలు చేసే మెటీరియల్‌కు సంబంధించిన అంచనాలకు ముందుగా హెచ్‌ఎంలు పీఎంసీ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. దానికి అనుగుణంగా ప్రింట్ పేమెంట్ అడ్వయిస్(పీపీఏ) తయారు చేసి సంబంధిత మండల విద్యాధికారి ధ్రువీకరణతో పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా బ్యాంకుకు సమర్పిస్తే నిధులు హెచ్‌ఎం, ఎస్ఎంసీ జాయింట్ ఖాతాకు జమ అవుతాయి. ఈ నిధులు వినియోగానికి సంబంధించిన బిల్లులు, ఓచర్లు కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఈ నిధుల వినియోగానికి ఇంత తతంగం ఉండగా ఇప్పటివరకు 87 పాఠశాలలకు సంబంధించి విడులైన రూ.9 లక్షల్లో ఒక్క పైసా కూడా ఇప్పటివరకు ఖర్చుచేయలేదు.

ఎన్టీఆర్ పార్కులో అభివృద్ధి పనులకు శ్రీకారం

రూ.20.80 లక్షలతో లెవలింగ్, వాకింగ్‌ట్రాక్ ఆధునికీకరణ పనులు ప్రారంభించిన కమిషనర్ వెంకటేశ్వరరావు

మొత్తం రూ.93.85 లక్షలతో వివిధ పనులు

మూడొంతులకు టెండర్లు పూర్తి

వచ్చేనెలలో ఆయా పనులు చేపట్టేలా కార్యచరణ

ఎమ్మెల్యే జనార్దన్ ఆదేశాలతో కదలిక

ఒంగోలు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరంలోని 37వ డివిజన్‌లో కీలక సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులకు కార్పొరేషన్ అధికారులు చర్యలు ప్రారంభించారు. తొలిగా ఆ డివిజన్‌తోపాటు పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది వచ్చి వాకింగ్ చేసే ఎన్టీఆర్ పార్కులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అందులో ప్రధానంగా అవసరమైన పార్కులో లెవలింగ్, రెండువైపులా వాకింగ్ ట్రాక్ ఆధునికీకరణ పనులను చేపట్టారు. సుమారు రూ.20.80 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ పనులను నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కే.వెంకటేశ్వరరావు శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం, సదుపాయాల మెరుగు లక్ష్యంగా 'అక్షరమే అండగా- పరిష్కారమే అజెండాగా' ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సంస్థలు ప్రజల సమక్షంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చావేదికలను నిర్వహించిన విషయం విదితమే. అందులోభాగంగా జనవరి 28న నగరంలోని 37వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ పార్కులో నిర్వహించిన సదస్సులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావులు పాల్గొనగా 37వ డివిజన్‌లోని వివిధ కాలనీలకు చెందిన ఐదారు వందల మంది ప్రజానీకం హాజరయ్యారు. తమ ప్రాంత సమస్యలను, మౌలిక సదుపాయాల మెరుగు అంశాలను ఆంధ్రజ్యోతి చర్చావేదికలో వారి దృష్టికి తీసుకొని రాగా పలు అంశాలపై ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వారికి హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో రూ.10కోట్లతో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. తక్షణ పనులపై ఎమ్మెల్యే ఆదేశాలతో కార్పొరేషన్ అధికారులు తొలుత ఆ ప్రాంతంలో శానిటేషన్ మెరుగు, ఆక్రమణల తొలగింపు ఇతరత్రా అంశాలపై దృష్టిపెట్టి పనిచేయడంతోపాటు ఆయా ప్రాంత ప్రజలు కోరిన పనులలో ప్రాధాన్యత గల వాటిని గుర్తించారు. సుమారు రూ.93.85 లక్షలతో 13 పనులకు ప్రతిపాదనలు చేశారు. దాదాపు ఇప్పటికే వాటిలో మూడొంతుల పనులకు టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేశారు.



పార్కులో పనులను కొబ్బరికాయకొట్టి ప్రారంభిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

వాకింగ్ ట్రాక్‌ల ఆధునికీకరణ

అందులో ప్రథమంగా ఆ ప్రాంత ప్రజల అందరి ఉమ్మడి అవసరాలలో కీలకమైన ఎన్టీఆర్ పార్కులో మూడు భాగాలుగా రూ.20.80 లక్షలతో లెవలింగ్, వాకింగ్ ట్రాక్‌ల ఆధునికీకరణ పనులకు టెండర్లు ఖరారు కాగా కాంట్రాక్టర్ వర్క్ ఆర్డర్ వారంరోజుల క్రితం ఇచ్చారు. ఆ పనులకు శనివారం ఉదయం కార్పొరేషన్ కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ చెన్నుపాటి వేణుగోపాలరావు, మునిసిపల్ ఇంజనీర్ చంద్రయ్య, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చెన్నుపాటి ప్రసాదరావు, గణపతి మాస్టారు, మన్నం హనుమంతరావు పాల్గొన్నారు. ఈ పనులను పది రోజుల్లో పూర్తిచేయాలని కమీషనర్ ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. అలా పూర్తయిన పనులను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రారంభిస్తారని అప్పటికి డివిజన్‌లో ప్రతిపాదించిన ఇతర రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు, పార్కులో ఆట స్థలంలో కొత్త పరికరాల ఏర్పాటు తదితరాలపై దృష్టి సారించి కొద్దిరోజుల్లోనే వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. కాగా పార్కులో అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం అక్కడి వాటర్ ట్యాంకు ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పలువురు స్థానికులు ఆయన దృష్టికి తీసుకు రావడంతో వాటర్‌ట్యాంకు మెట్లపైకి ఇతరులు ఎక్కే అవకాశం లేకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి

మార్టూరు,మార్చి22(ఆంధ్రజ్యోతి): పోక్సో చట్టంపై బాలికల తల్లి తండ్రులు అవగాహన కలిగిఉండాలని మండల న్యాయ సేవాధికారసంస్థ ఛైర్మన్, అద్దంకి సీనియర్ సివిల్ న్యాయాధికారి డి. నాగవెంకటలక్ష్మి అన్నారు. శనివారం సాయంత్రం మార్టూరు గ్రామ పంచాయతీ పరిధిలోని సుగాలికాలనీలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా న్యాయాధికారి మాట్లాడుతూ మైనరు బాలికల తల్లి దండ్రులు తమ కుమార్తె ప్రవర్తన, నడవడికలను గమనిస్తూ, వారికి మానసిక స్థైర్యాన్ని కలిగించాలన్నారు. కోర్టులలో, పోలీస్‌స్టేషన్‌లలో వాస్తవాలను తెలియజేసిన పుడే బాధితులకు పోక్సో చట్టంద్వారా న్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా నిందితులకు కూడా చట్ట పరంగా శిక్ష పడుతుందన్నారు.సీఐ ఎం. శేషగిరిరావు మాట్లాడుతూ మైనర్లకు తల్లి దండ్రులు ద్విచక్రవాహనాలను ఇవ్వవద్దన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సదస్సుకు న్యాయవాది ప్రకాష్ అధ్యక్షత వహించారు. న్యాయవాది తాళ్లూరి మార్తా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మార్టూరు సుగాలికాలనీలో న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న అద్దంకి సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి,వేదికపై సీఐ శేషగిరిరావు

విద్యార్థులు మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలి

- సీనియర్ సివిల్ న్యాయాధికారిణి ప్రశాంతి

యద్దనపూడి(పర్చూరు : విద్యార్థినులు విద్యతోపాటు మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలని పర్చూరు కోర్టు సీనియర్ సివిల్ న్యాయాధికారిణి కె.ప్రశాంతి అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం యద్దనపూడి బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందరర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయాధికారిణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని చెడు ప్రవర్తన-మంచి ప్రవర్తన పట్ల అవగాహన కల్గిఉండాలన్నారు. వేసవి సెలవుల సమయంలో చుట్ట పక్కలవారితో జాగ్రత్త వహించాలన్నారు. ఈకార్యక్రమంలో కె.ప్రమీలా, న్యాయవాది సీహెచ్.రమణి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాలికలకు రక్షణగా..

- న్యాయాధికారి సుధ

చీరాల : లైంగికంగా బాధింపబడే చిన్నారుల రక్షణకు పోక్సో చట్టం ప్రయోజనకరంగా ఉంటుందని న్యాయాధికారి సుధ అన్నారు. స్థానిక వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా న్యాయాధికారి సుధ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి రిహానా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐలు శ్రీనివాసరావు, నాగభూషణం, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



యద్దనపూడి గురుకులంలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ న్యాయాధికారిణి కె.ప్రశాంతి

విద్యతోపాటు క్రమ శిక్షణను అలవర్చుకోవాలి

- న్యాయాధికారిణి పి.శాంతి

ఉప్పుటూరు(పర్చూరు) : విద్యతోపాటు, క్రమ శిక్షణను కూడా విద్యార్థులు అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పర్చూరు జూనియర్ సివిల్ న్యాయాధికారిణి పి.శాంతి అన్నారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉప్పుటూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా బాలికలు చెడు ప్రవర్తన - మంచి ప్రవర్తన పట్ల అవగాహన కల్గిఉండాలన్నారు. ఎవరు అయినా చెడుగా ప్రవర్తిస్తే 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్‌చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వసుందరాదేవి, సీనియర్ న్యాయవాదులు రవీంధర్‌రెడ్డి, పూరిమెట్ల జాన్‌బాబు, ఎస్సై మాల్యాద్రి, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీబీకి పట్టుబడిన అవినీతి ప్రిన్సిపాల్

- డబ్బులిస్తేనే జీతం బిల్లు చేస్తానని డిమాండ్
- అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించిన అటెండర్
- చీమకుర్తిలో ఆయన నివాసంలోనే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

చీమకుర్తి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): లంచం తీసుకుంటూ అవినీతి ప్రిన్సిపాల్ ఏసీబీకి చిక్కారు. తన పాఠశాలలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న అటెండర్ నుంచి డబ్బులు తీసుకుంటుండగా అధికారులు రెడ్‌హ్యాడెడ్‌గా పట్టుకున్న సంఘటన శనివారం చీమకుర్తిలో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ శిరీష కథనం ప్రకారం.. చీమకుర్తి పట్టణంలో గరికమెట్ల వద్ద ఉన్న ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఎం.ప్రవీణ్‌కుమార్ ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నాడు. అదే పాఠశాలలో ఔట్ సోర్సింగ్ విధానంలో ఆఫీస్ సబార్డినేట్ (అటెండర్)గా వీరయ్య విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా వేసవి సెలవుల్లో పనిచేసినందుకు రెండు నెలల పాటు వచ్చే జీతానికి బిల్లులు పంపించాలంటే ఒక నెల జీతం తనకివ్వాలని ప్రిన్సిపాల్ డిమాండ్ చేశాడు. దీంతో వీరయ్య అంతమొత్తం ఇచ్చుకోలేక ఒంగోలు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారిచ్చిన ప్లాన్ ప్రకారం శనివారం చీమకుర్తి పట్టణంలో తూర్పుబజార్‌లో నివాసం ఉంటున్న ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ ఇంటికి వెళ్లిన వీరయ్య రూ.17,500ను ఇచ్చారు. అదే సమయంలో అక్కడే మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు ప్రవీణ్‌కుమార్‌ని పట్టుకున్నారు. అక్కడి నుంచి అతనిని పాఠశాలకు తరలించారు. తదుపరి ఒంగోలుకు తీసుకెళ్లారు.

ప్రిన్సిపాల్ వైఖరిపై పలు ఆరోపణలు...

ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్‌పై ఇప్పటికే పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ విజయప్రతాపరెడ్డి పాఠశాలను సందర్శించారు. నాసిరకం బియ్యం, సరుకులతో వంటలు చేసి విద్యార్థులకు వడ్డిస్తున్నట్లు ఆయన గుర్తించారు. దీనికి సంబంధించి వివరణ ఇవ్వాలని ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీస్ ఇచ్చారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్,ఎక్స్‌కవేటర్

ఇసుక అక్రమ తవ్వకాలపై దాడులు

- ట్రాక్టర్, జేసీబీ స్వాధీనం

ఈపూరుపాలెం(చీరాల), మార్చి 22 (ఆంధ్రజ్యోతి) :ఈపూరుపాలెం స్టేషన్ పరిధిలోని శివారు ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈక్రమంలో రవాణాకు వినియోగిస్తున్న ట్రాక్టర్, ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. అలాగే డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

అగ్ని ప్రమాదాలతో వారంలో ఇరువురు వృద్ధురాళ్ల మృతి

చీరాల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కాలంలో వన్‌టౌన్ స్టేషన్ పరిధిలో అగ్ని ప్రమాదంతో ఇరువురు వృద్ధ మహిళలు మృత్యువాత పడ్డారు. స్థానిక బోస్ నగర్‌కు చెందిన దివ్వెల సీతా మహాలక్ష్మి(70) కుటుంబ సభ్యులు పై అంతస్థులో ఉండగా ఈమె కింద గదిలో ఉంటోంది. ఈక్రమంలో దీపారాధన చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకోవడంతో ప్రమాదం బారిన పడింది. దీంతో ఐదు రోజులుగా స్థానికంగా ఓ ప్రయివేట్ వైద్యశాలలో కుటుంబ సభ్యులు వైద్యం అందిస్తుండగా శనివారం ఉదయం మృత్యువాత పడింది. అలాగే సుమారు పది రోజుల క్రితం జాండ్రపేటకు చెందిన బండారు వెంకట శేషారత్నం(70) ఇంట్లో దీపారాధన చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకుంది. ఈక్రమంలో చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందింది. రెండు ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే రోజుల వ్యవధిలోనే రెండు ఘటనలు జరగడంపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని మోటర్ సైకిలిస్టు మృతి

మేదరమెట్ల, మార్చి 22(ఆంధ్రజ్యోతి):జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని ద్విచక్రవాహన చోదకుడు మృతి చెందాడు. ఈఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. అద్దంకి పట్టణం దామవారిపాలెంకు చెందిన ఏలూరి ఆదినారాయణ(24) మేదరమెట్ల బైపాస్‌లో అద్దంకి వెళ్లడానికి ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి మలుపు తిరుగుతుండగా గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆదినారాయణ తల రోడ్డుకు తగలడంతో అడికక్కడే మృతి చెందాడు. మేదరమెట్ల ఎస్ఐ షేక్ మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన ఆదినారాయణ

గుర్తుతెలియని వాహనాన్ని ఢీకొన్న కారు

జాతీయ రహదారిలో కొరిశపాడు ఫ్లైవోవర్‌పై శనివారం వేకువజామున ఒంగోలు వైపు నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు ముందు వెళ్తున్న గుర్తు తెలియని వాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారులో తెనాలి ఐతా నగర్‌కు చెందిన ఎస్. వెంకట సాయి కృష్ణ, మరొక వ్యక్తి ఉన్నారు. వీరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. కారు ముందుభాగం పూర్తి దెబ్బతినింది. మేదరమెట్ల పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

వాన నీటిని ఒడిసిపడదాం

జిల్లాలో అరకొర నీటి సౌకర్యాలు, అత్యధిక ప్రాంతం వర్షాధారమే. సరైన వర్షాలు లేక ఏటా కరువు బారిన పడుతూ సాగునీటికే కాక తాగు, ఇతర సాధారణ అవసరాలకు కూడా నీరు అందుబాటులో లేక అవస్థలు పడుతున్న పరిస్థితి. అయితే ప్రజల నీటి సమస్యలపై ప్రభుత్వం దృష్టిసారించింది. అందులో భాగంగా నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన చర్యలు మొదలయ్యాయి. వాన నీటిని ఒడిసిపట్టేందుకు ప్రణాళిక సిద్ధమైంది. ఆ మేరకు పొలాల్లో భారీగా పంట కుంటలు తవ్వాలని నిర్ణయించింది. ఉపాధి హామీ పథకం అనుసంధానం చేసి కరువు బారిన పడుతున్న జిల్లాలో పెద్దఎత్తున నీటి సంరక్షణ పనులకు శ్రీకారం చుట్టింది. ఆ మేరకు శనివారం ఫాంపాండ్స్ తవ్వకాలు ప్రారంభమయ్యాయి. మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారీయా సింగరాయకొండ మండలం కనుమళ్లలో పంట కుంట తవ్వకాన్ని ప్రారంభించారు.



ఒంగోలులోని డ్వామా కార్యాలయంలో ఇంకుడుగుంతల పనులను ప్రారంభిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా

జిల్లావ్యాప్తంగా భారీగా నీటి సంరక్షణ పనులు

ఉపాధి పథకంతో అనుసంధానం

పంట కుంటలు, ఇంకుడు గుంటలు, చెరువుల ఆధునికీకరణ పనులు ప్రారంభం

కనుమళ్లలో పాల్గొన్న మంత్రి స్వామి, కలెక్టర్

ఒంగోలులోని డ్వామా కార్యాలయంలో జలశక్తి కేంద్రం ప్రారంభం

ఒంగోలు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): భారీ పనులు కాకుండా వాన నీటిని వృథాగా వెళ్లకుండా ఒడిసి పట్టే లక్ష్యంతో చిన్న, మధ్యతరహా స్థాయిలో కుంటల తవ్వకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో ప్రధానంగా పంట పొలాల్లో అన్ని అవసరాలకు ఉపకరించేలా రాష్ట్రవ్యాప్తంగా లక్షా 55వేల పంట కుంటలు(ఫాంపాండ్స్)ను 2025-26 ఆర్థిక సంవత్సరంలో తవ్వాలని నిర్ణయించారు. అలాగే ఇళ్లు, కార్యాలయాల్లో ఇంకుడు గుంటలు, ఊరూరా ఉండే చెరువులు, కుంటలలో పూడికతీత, ఇతర ఆధునికీకరణ పనులతో పాటు పది రకాల నీటి సంరక్షణ పనులు చేపట్టనున్నారు. రాష్ట్రంలో 380 గ్రామాల్లో భూగర్భజలాలు ఖాళీ అయినట్లు కేంద్రం గుర్తించగా అందులో అత్యధికంగా జిల్లాలోనే 93 ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో జిల్లాలో భారీగా నీటి సంరక్షణ పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించడంతో కలెక్టర్ తమీమ్ అన్సారియా, డ్వామా పీడీ జోసఫ్‌కుమార్‌లు అందుకు కార్యచరణ రూపొందించారు. ప్రపంచ జలదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నీటి సంరక్షణ పనులకు శ్రీకారం చుట్టింది. తొలుత పొలాల్లో పంటకుంటలపై దృష్టిపెట్టారు, సంబంధిత శాఖ మంత్రి అయిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లాలో పంట కుంటల తవ్వకం పనులు ప్రారంభించగా రాష్ట్రవ్యాప్తంగా ఈ పనులు ప్రాధాన్యత ఉన్న జిల్లాల్లో సంబంధిత జిల్లా మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యులు కావాలని ప్రభుత్వం ఆదేశించింది.

కనమళ్లలో ప్రారంభం

జిల్లాలో శనివారం పంట కుంటల తవ్వకాల పనులకు యంత్రాంగం శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో లక్షా 55వేల పంట కుంటలు లక్ష్యం కాగా జిల్లాలో 9,500 లక్ష్యంగా నిర్ణయించారు. సగటున ఒక్కొక్క కుంట తవ్వకానికి రూ.50వేల వరకు ఉపాధి హామీ పథకం కింద రైతులకు ఇవ్వనున్నారు. జిల్లావ్యాప్తంగా శనివారం ఈ పనులను జలదినోత్సవం సందర్భంగా డ్వామా ఆధ్వర్యంలో చేపట్టగా సింగరాయకొండ మండలం కనుమళ్లలో రాష్ట్రమంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి పంట కుంటల తవ్వకం పనులు ప్రారంభించారు. కలెక్టర్ అన్సారియా, డ్వామా పీడీ జోసఫ్‌కుమార్‌లు పాల్గొన్నారు. అక్కడ రూ.2.32లక్షలతో తవ్విన మోడల్ పంట కుంటను ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు. మార్కాపురం మండలంలో 260 కుంటలు తవ్వనుండగా గోగులదిన్నె గ్రామంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఈ పనులను ప్రారంభించారు. పెద్దారవీడు మండలం శివాపురంలో పంటకుంట తవ్వకం పనులను వైపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎరిక్షన్‌బాబు ప్రారంభించగా జిల్లాలోని అన్ని మండలాల్లోనూ డ్వామా సిబ్బంది నేతృత్వంలో ఈ పనులు ప్రారంభమయ్యాయి.

డ్వామా కార్యాలయంలో జలశక్తి కేంద్రం ఏర్పాటు

ఇదిలా ఉండగా నీటి సమస్య పరిష్కారం, సంరక్షణ పనుల పర్యవేక్షణ లక్ష్యంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆలోచన మేరకు ఒంగోలులోని డ్వామా కార్యాలయంలో జలశక్తి కేంద్రం పేరుతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. జల దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి ఆ కేంద్రాన్ని ప్రారంభించగా కలెక్టర్ అన్సారియా, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, డ్వామా పీడీ జోసఫ్‌కుమార్‌లు పాల్గొన్నారు. జిల్లాలో నీటి వనరుల, భూగర్భజలాల స్థితిగతులు, వాటిని సంరక్షించుకునేందుకు ప్రభుత్వం ఉపాధి పథకం ద్వారా చేపట్టే పనుల నమూనాలు ఇందులో ఉంటాయి. డ్వామా సిబ్బందితోపాటు ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, గ్రౌండ్‌వాటర్ ఇతర సిబ్బంది సమన్వయంతో ఈ కేంద్రం నడవనుంది. అన్నిరకాల నీటి సమస్యలను ఈ కేంద్రం వారు తీసుకొనే కాల్ సెంటర్ లాగా కూడా ఇది ఉపకరించనున్నట్లు సమాచారం.

గేట్‌లో సాయి లోకేష్‌కు 81వ ర్యాంక్

పంగులూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి):గేట్ పోటీ పరీక్షలో పంగులూరు విద్యార్థి పొత్తూరి లక్ష్మీ శ్రీ సాయి లోకేష్ ఆలిండియా స్థాయిలో 81వ ర్యాంక్ సాధించాడు. పంగులూరుకు చెందిన పొత్తూరి సంజీవరావు కుమారుడు లక్ష్మీ శ్రీ సాయి లోకేష్ ఒంగోలులోని కీర్తి పబ్లిక్ స్కూల్లో 7వ తరగతి వరకు, 8,9,10 మోడరన్ పాఠశాల చిలకలూరిపేటలో చదివాడు. అనంతరం ఒంగోలులోని దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేసిన సాయి లోకేష్ బంగారు పతకం సాధించాడు. తండ్రి ప్రయివేట్ సంస్థలలో అకౌంటెంట్‌గా పని చేస్తుండగా తల్లి విశాలి గృహిణి. సాయిలోకేష్‌ను పంగులూరు నీటిసంఘం ఉపాధ్యక్షుడు రావూరి హరిబాబు, స్థానిక పెద్దలు అభినందించాడు.



అవీ..ఇవీ



జాతీయ జెండాతో సందడి చేస్తున్న కమాండెంట్స్, పోలీసులు

దేశ రక్షణ ప్రతి పౌరుని బాధ్యత

రామాపురం(చీరాల), మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : దేశాన్ని ఉగ్రవాదుల నుంచి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్‌కుమార్ అన్నారు. కోస్టల్ సైక్లోథాన్ - 2025 సైకిల్ ర్యాలీ శనివారం రామాపురం నుంచి బయలు దేరే క్రమంలో ముందుగా తీరంలోని ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే జాతీయ జెండా ఆవిష్కరణతో అందరిని ఉత్సాహ పరిచారు. తీరంలో ప్రమాదాల నియంత్రణకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ అభిషేక్, సీఐ శేషగిరిరావు, ఎస్సై చంద్రశేఖర్, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ప్రభాకర్, అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్‌సింగ్, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, విజిలెన్స్ ఎస్సై శశికుమార్, స్థానిక గ్రామ పెద్దలు, మత్స్యకారులు పాల్గొన్నారు.



ఉప్పుటూరులో ఉపాధి పథకం ద్వారా చేపడుతున్న ఫాంపాండ్స్‌ను పరిశీలిస్తున్న డ్వామా పీడీ విజయలక్ష్మి, ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఉప్పుటూరు(పర్చూరు),మార్చి 22(ఆంధ్రజ్యోతి): జీవనోపాధిని పెంపొందించుకునే విధంగా ప్రభుత్వం కల్పించిన జాతీయ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పీడీ ఏవీ విజయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని ఉప్పుటూరు గ్రామంలో రైతుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేస్తున్న ఫాం పాండ్స్(పంట కుంటలు)ను పరిశీలించారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ పంట కుంటలు ఫైర్లకు ఆరుతడులు అందించుకునేందుకు ఎంతగానో దోహద పడతాయని, రైతులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఉపాధి పనుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డులను అందించే విధంగా ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్, ఏపీడీ కోటయ్య నాయక్, ఏపీవో డి.బుల్లయ్య, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



అతిథులకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కళాశాల విద్యార్థిని

జలమే జీవనాధారం

చీరాల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : భవిష్యత్ తరాలకు జలమే జీవనాధారమని, నీటి వనరులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జలజ్యోతి మిషన్ శాస్త్రవేత్త డా.ఎం. సుధీర్ కుమార్, మునిసిపల్ డీఈ రఘురామ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఆధ్వర్యంలో వరల్డ్ వాటర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అతిథులు మాట్లాడుతూ నీటి వనరులు కలుషితం వలన ప్రాణాలు కోల్పోతున్నట్లు వివరించారు. నీటి విలువను అందరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్, కిరణ్‌కుమార్, జ్యోతిస్వరూప్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మామిడి పూతను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారిణి దీప్తి

మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పంగులూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి):మామిడిలో పూత బాగా వచ్చేందుకు అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అద్దంకి డివిజన్ ఉద్యానఅధికారి ఎస్.దీప్తి సూచించారు. మండలంలోని ముప్పవరం, కొండమూరు గ్రామాలలో శనివారం మామిడి తోటలలో పంట పరిస్థితిని స్థానిక రైతులతో కలసి పరిశీలించారు. మామిడి పంటలో పూత అధికంగా వచ్చేందుకు 13.0.45 ఒక లీటరు నీటికి 5 గ్రాములు, బోరాన్ ఒక లీటరికి 3 గ్రాములు చెట్లపై పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు దినేష్, దిల్హా, రైతులు పాల్గొన్నారు.

వెంటాడుతున్న అకాల వర్ష భయం



ఉప్పుటూరు గ్రామంలో వర్షపు భయంతో వాములుగా మండెవేసుకున్న వైట్‌బర్లీ పొగాకు

పంటలను కాపాడుకునేందుకు రైతుల ఉరుకులు పరుగులు

పర్చూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : పంట చేతికి అందే తరుణంలో అకాల వర్షం భయం అన్నదాతలను కలవరానికి గురిచేస్తోంది. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆరుగాలం చెమటోడ్చి వ్యవప్రయాసలకు ఓర్చి పండించిన పంటలను కాపాడుకునేందుకు రైతులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. ముఖ్యంగా భారీ పెట్టుబడులు పెట్టి సాగుచేసిన వైట్‌బర్లీ పొగాకు, మిర్చి పంటలు ఆరుబయటే ఎండబెట్టుకున్నారు. పొగాకు(వైట్‌బర్లీ) తాళ్లు అన్నీ పొలాల్లో పందిళ్లకు కట్టి ఉన్నాయి. మిరప కొంత కాయలు కోసి కల్లాల్లో ఆరబెట్టగా మరి కొంత పంట పొలంలోనే ఉంది. ప్రస్తుతం నాణ్యమైన రకం పొగాకు అంతా పొలాల్లో పందిళ్లకు కట్టిఉంది. పూర్తి స్థాయిలో ఎండనందున ఇప్పుడు తీసి మండెలు వేస్తే బూజుపట్టే ప్రమాదం ఉంది. అలానే ఉంచితే భారీ వర్షం పడితే పందిళ్ల నేలకు ఒరిగి పొగాకు మట్టికొట్టుకొని నాణ్యత పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంది. దీంతో భారీ వర్ష సూచనలు అన్నదాతలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇక మిర్చి రైతుల పరిస్థితి దాదాపు ఇదే విధంగా ఉంది. కల్లాల్లో ఉన్న పంట పూర్తిగా ఎండకుండా బస్తాల్లో నింపి నిల్వచేస్తే బూజుపట్టి పాడయ్యే పరిస్థితి ఉంది. చేలో ఉన్న కాయలు తడిస్తే తాలుగా మారే అవకాశం ఉంది. అలా జరిగితే మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నదాతలు అంటున్నారు.



నూతలపాడు వద్ద నేలపై ఆరబోసి ఎండ పెట్టిన మిర్చి పైరు

బాపట్ల జిల్లా వ్యాప్తంగా సాగు విస్తీర్ణం

ఖరీఫ్ 2024-25 సాధారణ సాగువిస్తీర్ణం	3,50,682
పంటలు పడిన విస్తీర్ణం	2,71,941
ఖరీఫ్‌లో మిర్చి సాధారణ విస్తీర్ణం	26,126 ఎకరాలు
పడిన పంట	8,399
రబీలో మిరప సాధారణ విస్తీర్ణం	15,647 ఎకరాలు
పడిన విస్తీర్ణం	8,522 ఎకరాలు
రబీలో పొగాకు సాధారణ విస్తీర్ణం	15,647 ఎకరాలు
పడిన విస్తీర్ణం	63,471 ఎకరాలు

శరవేగంగా బీటీ రోడ్ల పనులు

మంత్రి రవికుమార్ చొరవతో గ్రామీణరహదారులకు మహర్దశ

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



సూరేపల్లి- వైదన గ్రామాల మధ్య చిల్లచెట్లను తొలగించి రోడ్డు పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్



వైదన నుంచి నామ్ రోడ్డు హైవే వరకు జరుగుతున్న తారు రోడ్డు పనులు

బల్లికురవ,మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకొని గ్రామీణ బీటీ రోడ్ల పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతోనే ప్రజలు గ్రామీణ రోడ్ల సమస్యను మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విన్నవించారు. వెంటనే అయన ఉపాధి హామీ పథకం నిధులను మంజూరు చేయించారు. దీంతో గత పది రోజుల నుంచి చెన్నుపల్లి- వైదన- సజ్జాపురం రోడ్డు అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. బల్లికురవ మండలం చెన్నుపల్లి నుంచి ముక్తేశ్వరం, సూరేపల్లి, వైదన గ్రామాల ప్రజలు నామ్ హైవే రోడ్డుకు వెళ్లాలన్నా, మండల కేంద్రానికి రావాలన్న నానా ఇబ్బంది పడేవారు. కూటమి ప్రభుత్వం రావడంతో మంత్రి ఉపాధి హామీ పథకం కింద రూ. 3 కోట్లను మంజూరు చేయించారు. ఈ నిధులతో బీటీ రోడ్డు పనులు జరుగుతున్నాయి.. రోడ్డు మార్జిన్‌లు కూడా బాగా అభివృద్ధి చేస్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే సంతమాగులూరు మండలంలోని సజ్జాపురం రోడ్డు పనులు కూడా వారం రోజుల నుంచి జరుగుతున్నాయి. గతంలో ఎవరూ రోడ్ల గురించి పట్టించుకోలేదని ఇప్పుడురోడ్లను అభివృద్ధి చేయడం ఎంతో ఆనందంగా ఉందని ప్రజలు అంటున్నారు.

హనుమంతరావుకు మంత్రి రవికుమార్ ఘన నివాళి

పాల్గొన్న గొట్టిపాటి అభిమానులు, టీడీపీనేతలు



దివంగత గొట్టిపాటి హనుమంతరావు సమాధిపై పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మంత్రి రవికుమార్, నేతలు , బంధువులు

యద్దనపూడి,(మార్టూరు)మార్చి22(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి దివంగత గొట్టిపాటి హనుమంతరావు విగ్రహానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శనివారం మాజీ మంత్రి, దివంగత గొట్టిపాటి హనుమంతరావు 28 వ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన యద్దనపూడి గ్రా మంలో నిర్వహించారు. తొలుత ఆయనకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు,బంధువులు,గొట్టిపాటి అభిమానులతో కలిసి హనుమంతురావు సమాధి వద్దకు వెళ్లారు. అక్కడ హనుమంతరావు సమాధితోపాటు,తన తండ్రి గొట్టిపాటి శేషగిరిరావు సమాధి వద్ద కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తరువాత యద్దనపూడి ప్రధానసెంటరులో ఉన్న హనుమంతరావు విగ్రహానికి, ఆయన కుమారుడు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గొట్టిపాటి నరసయ్యల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో టీడీపీ దర్శి నియోజకవర్గ సమన్వయకర్త గొట్టిపాటి లక్ష్మి, గొట్టిపాటి భరత్, మాజీ ఎంపీపీ గొట్టిపాటి రాంబాబు,యద్దనపూడి ,అద్దంకి నియోజక వర్గాలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అద్దంకిలో

అద్దంకి : అద్దంకి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో హనుమంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ అద్దంకి పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కాకాని అశోక్, కుందారపు రామారావు, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, అత్తులూరి రమేష్, లహరి, రాజశేఖర్, పుల్లయ్య పాల్గొన్నారు.

సంతమాగులూరులో..

సంతమాగులూరు :సంతమాగులూరు మండలం పుట్టావారి పాలెం అడ్డరోడ్డులో శనివారం గొట్టిపాటి హనుమంతరావు కాంశ్య విగ్రహానికి స్థానిక టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. నాయకులు తేలప్రోలు రమేష్, చేవూరు వాసిరెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి, చింతా రామారావు, దుద్యాల గాలియ పాల్గొన్నారు.

బల్లికురవలో..

బల్లికురవ : దివంగత మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతిని మండల టీడీపీ నేతలు శనివారం నిర్వహించారు. మండల సీనియర్ నాయకులు మలినేని గోవిందరావు హనుమంతరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం మండల టీడీపీ అధ్యక్షుడు కొండేటి ఇజ్రాయల్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, సీనియర్‌నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో వాసవీ కన్యకా పరమేశ్వరి

కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రథమ వార్షికోత్సం

మార్టూరు,మార్చి22(ఆంధ్రజ్యోతి):స్థానిక బొడ్డు రాయి సెంటరు సమీపంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రథమ వార్షిక వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణం అంతా రకరకాలపూలతో అలంకరించారు. అమ్మ వారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.గ్రామంలోని ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి పసుపు,కుంకుమ,పూలు,గాజులను సమర్పించారు. దేవస్థానం కమిటీ అధ్యక్షులు కనమర్లపూడి సాంబ శివరావు,సెక్రటరీ కోటేశ్వరరావుల ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

- వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి మధుసూదనరావు



సమావేశంలో మాట్లాడుతున్న వయోజన విద్యాశాఖ జిల్లా నోడల్ అధికారి మధుసూదనరావు

చినగంజాం, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్, నవభారత్ సాక్షరతా కార్యక్రమం ముఖ్యఉద్దేశమని వయోజన విద్యాశాఖ జిల్లా నోడల్ అధికారి కే.మధుసూదనరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో నవభారత్ సాక్షరతా కార్యక్రమం, ఫౌండేషన్ లిటరన్ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్ కార్యక్రమంపై స్వయం సహాయక మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలకు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం గద్దె పెదసుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధుసూదనరావు మాట్లాడుతూ మండలంలో స్వయం సహాయక బృందాలలో మొదటి విడతలో, చదువురాని 680 మంది మహిళలను గుర్తించి, వారికి వారి గ్రూపులోనే ఉన్న చదువుకున్న మహిళలతో చదువు చెప్పించడం జరిగిందని తెలిపారు. ఇలా చదువు నేర్చుకున్న మహిళలు చదవడం, రాయడం, లెక్కలు చేయడం వంటి అంశాలలో వారు ఏ మాత్రం పురోగతి సాధించారో అంచనా చేయడానికి ఎఫ్ఎల్ఎన్ఏటీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష 3గంటల పాటు ఉంటుందని, ఈ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకున్న మహిళలు వారికి వీలైన సమయంలో పరీక్షా కేంద్రానికి వచ్చి రాసుకొని వెళ్లవచ్చునని తెలిపారు. పరీక్షకు ఇన్విజిలేటర్లు, వ్యాల్యుయేటర్లుగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు వ్యవహరించనున్నట్లు తెలిపారు.

నూతనంగా ఉల్లాస్ కేంద్రాల ద్వారా చదువు నేర్చుకున్న మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ పర్యవేక్షకులు కొణిదల మనోరంజన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, ఆయా గ్రామాల వీవోఏలు, వలంటరీ ఉపాధ్యాయులు, సీసీలు పాల్గొన్నారు.

నిస్సహాయులకు చేయూత



నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న అనిల్

చీరాల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : నిస్సహాయులకు చేయూతను అందించడంలో ఎంతో ఆనందముందని పద్మ భాస్కర్ ఫౌండర్ గంటా అనిల్‌కుమార్ అన్నారు. తెలుగు, తమిళ పండుగలను పురస్కరించుకుని శనివారం పట్టణంలోని రోడ్ల వెంబడి చిత్తు కాగితాలు సేకరించి జీవనం సాగిస్తున్న తమిళ మహిళలకు హరిత యలమంచిలి, చరిత యలమంచిలి(యూఎస్ఏ) వారి ఆర్థిక సహాయంతో సుమారు 50 మందికి నూతన వస్త్రాలు బహూకరించారు. ట్రస్టు ఆధ్వర్యంలో నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు అనిల్ తెలిపారు.

దాతల సాయంతో ఉన్నత విద్య

దాతలు అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని మునిసిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పేరాల ఆధ్వర్యంలో గత నెలలో స్థానిక కేజీఎం పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా లోపాలు గుర్తించిన 38 మంది విద్యార్థులకు శనివారం క్లబ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లను కమిషనర్ అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణమోహన్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

నేడు మార్టూరులో శ్రీనివాస కల్యాణం

మార్టూరు,మార్చి22(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి కల్యాణ మండపంలో ఆదివారం కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు శ్రీవేంకటేశ్వరస్వామి భక్త సమాజం కమిటీ సభ్యులు తెలిపారు.తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుందన్నారు.

నివేశన స్థలాలు ఇవ్వాలి

చీరాల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన నిరుపేదలకు నివేశన స్థలాలు అందించి ఆదుకోవాలని సీపీఎం నాయకులు ఎన్. బాబురావు డిమాండ్ చేశారు. శనివారం నాయకులు వసంతరావు, జయరాజ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం నిర్వహించిన ప్రజా చైతన్యయాత్రలో ఎక్కువ శాతం ఇళ్ల స్థలాల సమస్యలు గుర్తించినట్లు వివరించారు. ఈనేపథ్యంలో వాటి పరిష్కారం కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు.

26న ఇంకొల్లులో జాబ్‌మేళా

ఇంకొల్లు,మార్చి 22,(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ఇంకొల్లులోని మారుతి ఐటీఐ కళాశాలలో ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు జాబ్‌మేళా జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు తెలిపారు. 10వ తరగతి, డిప్లమో, డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు అర్హులని అన్నారు. ఎంపికైన వారికి అర్హతను బట్టినెలకు రూ.15వేల నుంచి రూ.20వేల వరకు జీతం ఉంటుందన్నారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

నేడు వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం

బల్లికురవ. మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : బల్లికురవ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఆదివారం వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అ శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మార్టూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వ్యవసాయ విద్యుత్ నిలిపి వేస్తున్నామని, రైతులు గమనించాలని ఏఈ కోరారు.

జీతాలు ఇప్పించాలని మంత్రికి వినతి

యద్దనపూడి,(మార్టూరు)మార్చి22(ఆంధ్రజ్యోతి): మాకు మేనెలనుంచి జీతాలు రావడంలేదని, అలాగే 2019 నుంచి రావలసిన పెయిడ్ హాలిడేస్ ని మంజూరు చేయించాలని అద్దంకి డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉపకేంద్రాలలో పనిచేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లు శనివారం యద్దనపూడిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.అద్దంకి డివిజన్ పరిధిలో అద్దంకి సౌత్,సాధునగర్,రావినూతల,యద్దనపూడిలోని 33-11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలలో పనిచేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లు వినతి పత్రం అందించించిన వారిలో ఉన్నారు.

స్కౌట్‌తో విద్యార్థులలో క్రమశిక్షణ

బల్లికురవ. మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : భారత్ స్కౌట్ శిక్షణ ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ పెరుగుతుందని ఎంఈవో రమేష్ అన్నారు. శనివారం మండలంలోని కొప్పెరపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నూతనంగా అందుతున్న స్కౌట్ , గైడ్స్ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఎంఈవో సమావేశం నిరహించారు. అనంతరం విద్యార్థులు స్కౌట్ డ్రస్సులు వేసుకోగా వారిని ఎంఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పురంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంకొల్లులో పొగాకు రైతుల సదస్సు

ఇంకొల్లు,మార్చి 22,(ఆంధ్రజ్యోతి) : బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని కోరుతూ రైతుసంఘం ఆధ్వర్యంలో 23వ తేదీ ఆదివారం 10 గంటలకు ఇంకొల్లులోని మాదాల అంజయ్య బిల్డింగ్ వద్ద రైతుసదస్సు జరుగుతుందని బాపట్ల జిల్లా రైతుసంఘం కార్యదర్శి తలపనేని రామారావు తెలిపారు.జిల్లాలో పొగాకు పండించిన రైతులు అందరూ ఈ సదస్సుకు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

రుణాల దరఖాస్తులకు గడువు పొడిగింపు

అద్దంకిటౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధి రుణాల దరఖాస్తుల గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ఎంపీడీవో బత్తిన సింగయ్య శనివారం ఒక ప్రకటన తెలిపారు. మండల ప్రజలు పెంచిన దరఖాస్తుల స్వీకరణ తేదీ ని గమనించి అర్హులు సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పేదరికం లేని సమాజం కోసమే సర్వే

సంతమాగులూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టిన పీ ఫోర్ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సచివాలయాల సిబ్బందిని డీఎల్‌డీవో పద్మావతి ఆదేశించారు. మండలంలోని గురిజేపల్లిలో శనివారంనిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఈ సర్వే వలన పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చటం, జీవన ప్రమాణాల్లో స్థాయిలో ఉన్న 20% గుర్తించి దూరం చేయడమే లక్ష్యమని తెలిపారు

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

మండలంలోని పలు గ్రామాలకు చెందిన రౌడీ షీటర్లకు ఎస్ఐ పట్టాభి రామయ్య శనివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రౌడీ షీటర్లపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.